


# గౌతమ్ న్యూస్
## తెలుగు దిన పత్రిక




హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 215, ఎడిటర్,భీముడు నాయక్ పేజిలు : 12, వెల రూ. 1, శుక్రవారం - 13 - సెప్టెంబర్ - 2024

PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## భారత్-చైనా సంబంధాలపై విదేశాంగ మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు





- బలగాల ఉపసంహరణకు సంబంధించిన సమస్యలు 75 శాతం పూర్తయ్యాయని వ్యాఖ్య
- సరిహద్దులో చైనా సైనికీకరణ పెరుగుతుండడమే అతిపెద్ద సవాలన్న జైశంకర్

**న్యూఢిల్లీ :** చైనాతో బలగాల ఉపసంహరణకు సంబంధించిన సమస్యలు దాదాపు 75 శాతం పరిష్కారం అయ్యాయని

## "బతకడానికి వచ్చినవాళ్లు" అన్న కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలపై
# కేసీఆర్ సమాధానం చెప్పాలి

- తెలంగాణలో పుట్టిన నన్ను ఎక్కడి నుంచో వచ్చిన వారు సవాల్ చేస్తారా? అన్న కౌశిక్ రెడ్డి
- బతకడానికి వచ్చినోళ్ల ఓట్లు కావాలి కాని వారికి టిక్కెట్లు ఇవ్వొద్దా? అని రేవంత్ రెడ్డి ప్రశ్న
- పీఏసీ పదవిని ప్రతిపక్షానికే ఇచ్చామన్న ముఖ్యమంత్రి
- నాడు కాంగ్రెస్ ఉండగా అక్బరుద్దీన్ ఒవైసీకి ఎందుకిచ్చారని ప్రశ్న




**హైదరాబాద్ :** "బతకడానికి వచ్చినోళ్ల ఓట్లు కావాలి కానీ... వారికి టిక్కెట్లు ఇవ్వవద్దా? బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాటలపై కేసీఆర్ సమాధానం చెప్పాలి" అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నేను తెలంగాణ గడ్డ మీద పుట్టిన బిడ్డని... ఎక్కడి నుంచో వచ్చి మా గడ్డ మీద కూర్చొని సవాల్ విసిరితే చూస్తూ కూర్చుంటామా? అని అరికెపూడి గాంధీని ఉద్దేశించి కౌశిక్ రెడ్డి అన్నారు. ఈ వ్యాఖ్యలను సీఎం తప్పుబట్టారు. ఆయన ఢిల్లీలో మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు.

## వాళ్ల పేర్లు ఎత్తడం కూడా అనవసరం

- ఏపీలో వరద విలయం
- విరాళాలు ప్రకటించిన టాలీవుడ్ ప్రముఖులు
- చెక్ లు అందించేందుకు ఏపీకి వచ్చిన బాలయ్య, సిద్ధు జొన్నలగడ్డ, విష్వక్సేన్

**అమరావతి :** ఏపీలో వరదల బాధితులకు టాలీవుడ్ ఆపన్నహస్తం అందిస్తోన్నసంగతి తెలిసిందే. విజయవాడలో




ముంపు బాధితులకు సినీ ప్రముఖులు భారీ విరాళాలు ప్రకటించారు. నందమూరి బాలకృష్ణ రూ.50 లక్షలు, సిద్దు జొన్నలగడ్డ రూ.15 లక్షలు, విష్వక్సేన్ రూ.5 లక్షలు ఏపీ సీఎం రిలీఫ్ ఫండ్ కు విరాళంగా

## జగన్, చంద్రబాబులను టార్గెట్ చేసి రైతుల పరిహారంపై వైఎస్ షర్మిల నయా డిమాండ్!




### ఎకరానికి 25 వేలు ప్రకటించాలి రైతుల నష్టానికి సమాధానం చెప్పాలి


**అమరావతి :** ఏపీలో వరదలకు దెబ్బ తిన్న పంటనష్టం ఎకరాకు 10వేలు కాదు..25వేల పరిహారం తక్షణం ఇవ్వాలని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి డిమాండ్ చేశారు. పెద్దాపురం మండలం, కంద్రుకోట గ్రామంలో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన వైఎస్ షర్మిల ఏలేరు ఆధునీకరణపై వైఎస్ఆర్ కున్న చిత్తశుద్ధి బాబు,జగన్ లకు లేదని మండిపడ్డారు. వరద ముంపుకు మీరంటే మీరే కారణం అని ఇద్దరూ విమర్శలు చేసుకుంటున్నారని అసహనం వ్యక్తం చేశారు.

- ఏలేరు వరద ముంపు ప్రభుత్వాల వైఫల్యం వల్లే
- జగన్ మీద బాబు, బాబు మీద జగన్ ఆరోపణలు .. కానీ ఇద్దరూ దోషులే

ఏలేరు వరద ముంపు ప్రభుత్వాల వైఫల్యం వల్లే ఏలేరు రైతులను నిండా ముంచిందని, వేల ఎకరాలు నీట మునిగాయని వైఎస్ షర్మిల పేర్కొన్నారు. దీనికి కారణం రాష్ట్ర ప్రభుత్వాలే అని,

## రైతుల భాగస్వామ్యంతో ఎంఎస్ఎంఈ పార్కులు..
# చంద్రబాబు సంచలన నిర్ణయాలు!!

- రైతుల భాగస్వామ్యంతో వారే ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేసుకునేలా కసరత్తు
- ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటులోను రైతుల భాగస్వామ్యం
- పరిశ్రమలకు సులభంగా అనుమతులు
- నిర్మాణంలో ఉన్న 7 క్లస్టర్ లను పూర్తి చెయ్యాలి
- ఆహార శుద్ధి పరిశ్రమకు రాష్ట్రంలో అపార అవకాశాలు




**అమరావతి :** ఉపాధి కల్పనలో కీలకమైన ఎంఎస్ఎంఈ ల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిచ్చి, వాటికి చేయూతను ఇస్తుందని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి తగు ప్రోత్సాహం అందిస్తే ఈ రంగం ద్వారా మంచి ఫలితాలను సాధించవచ్చని సిఎం అభిప్రాయం వ్యక్తం చేశారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ, ఆహార శుద్ధి పరిశ్రమల శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో

## ప్రకాశం బ్యారేజీని సందర్శించిన కేంద్ర బృందం



- కేంద్ర బృందానికి వివరాలు వెల్లడించిన జలవనరుల శాఖ అధికారులు
- బ్యారేజీ నీటి ప్రవాహం సహా వివిధ అంశాలను బృందం దృష్టికి తీసుకెళ్లిన అధికారులు
- ధవళేశ్వరం వద్ద కొనసాగుతున్న రెండో ప్రమాద హెచ్చరిక

## సుప్రీంకోర్ట్ చీఫ్ జస్టిస్ ఇంట్లో గణేశ్ పూజకు ప్రధాని మోదీ.. చెలరేగిన తీవ్ర రాజకీయ దుమారం




- ఈ కలయిక ఆందోళనకర సందేశాన్ని ఇస్తోందంటున్న విపక్షాలు
- ప్రజలకు సందేహాలు కలుగుతాయన్న సంజయ్ రౌత్
- గురువారం జస్టిస్ డీవై చంద్రచూడ్ నివాసంలో జరిగిన గణేశ్ పూజలో పాల్గొన్న ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ :** సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ ఇంట్లో గురువారం జరిగిన గణేశ్ పూజలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొనడంపై తీవ్ర రాజకీయ దుమారం చెలరేగింది. ఇందుకు సంబంధించిన వీడియో ఒకటి వైరల్‌గా మారడంపై విపక్షాలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నాయి. ప్రధాని, చీఫ్ జస్టిస్

# సీఎం చేసిన ద్రోహానికి ఎంతమంది ప్రాణాలు బలిపెట్టాలి

- రైతు భరోసా, రుణమాఫీ కాలేదని రైతులు ప్రాణాలు వదులుతున్నారని ఆందోళన
- రైతు రుణమాఫీ... రైతు భరోసా బోగస్ అని మండిపాటు
- ఏకకాలంలో రూ.2 లక్షల మాఫీ అని చెప్పి మాట తప్పిన సీఎంను ఏం చేయాలని ఆగ్రహం




**హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డి చేసిన ద్రోహానికి ఎంతమంది రైతులు ప్రాణాలు బలిపెట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. రుణమాఫీ కాలేదని కొందరు... పెట్టుబడి సాయం రైతు భరోసా రాక మరికొందరు ప్రాణాలు వదులుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నప్పటికీ

## పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గే ఛాన్స్.. పెట్రోలియం శాఖ కార్యదర్శి సంకేతాలు!




- అంతర్జాతీయ మార్కెట్లో మూడేళ్ల కనిష్ఠానికి చమురు ధరలు
- ఇదే స్థాయిలో ఉంటే మన వద్ద ధరలు తగ్గే అవకాశముందంటున్న నిపుణులు
- తక్కువ ధరకు వస్తుండటంతో రష్యా నుంచి ఎక్కువ దిగుమతి చేసుకోవాలని భావిస్తున్నట్లు తెలిపిన జైన్

**ఢిల్లీ:** అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు భారీగా పడిపోయాయి. కొన్ని వారాల క్రితం బ్యారెల్ చమురు ధర 80 డాలర్లకు పైగా ఉండగా..

## రాహుల్ గాంధీ దేశాన్ని వదిలి వెళ్లిపోవాలి




- రాహుల్ గాంధీ మాట్లాడే మాటలను సంఘ విద్రోహ శక్తులు సమర్థిస్తుంటారన్న బీజేపీ నేత
- ఉగ్రవాద సంస్థలకు, రాహుల్ గాంధీకి ఏమైనా సంబంధాలు ఉన్నాయా? అని నిలదీత
- హైడ్రా పేరుతో నాటకాలు ఆడుతున్నారని ఆగ్రహం

## నాపై హత్యాయత్నం జరిగింది... విడిచిపెట్టే ప్రసక్తే లేదు

- చర్యకు ప్రతిచర్య ఉంటుందన్న పాడి కౌశిక్ రెడ్డి
- నేడు గాంధీ ఇంటికి వెళ్లి నిరసన తెలుపుతామన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే
- ప్లాన్ ప్రకారమే గుడ్లు, టమాటాలు తెచ్చి దాడి చేశారని ఆగ్రహం

**హైదరాబాద్ :** చర్యకు ప్రతిచర్య తప్పకుండా ఉంటుందని, విడిచిపెట్టే ప్రసక్తే లేదని, ఆ ప్రతిచర్య ఎలా ఉంటుందనేది నేడు చూస్తారని హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హెచ్చరించారు. ఈరోజు తనపై హత్యాయత్నం జరిగిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. అరికెపూడి గాంధీ తన అనుచరులతో కౌశిక్ రెడ్డి ఇంటి ఎదుట బైఠాయించిన సమయంలో ఉద్రిక్తత తలెత్తింది. గాంధీని పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం కౌశిక్ రెడ్డి బయటకు వచ్చి మీడియాతో మాట్లాడారు.




## రేవంత్, పోలీసులకు హరీశ్ రావు హెచ్చరిక

### రాహుల్ గాంధీకి సూటి ప్రశ్న

- సిద్దిపేటలో నా క్యాంపు కార్యాలయంపై దాడి
- ఏసీపీ, సీఐని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్




**హైదరాబాద్ :** హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, ఆయన అనుచరుల దాడిని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. హైదరాబాద్ నగరంలో పట్టపగలు ఎమ్మెల్యే ఇంటిపై జరిగిందని మండిపడ్డారు. ఈ దాడి రేవంత్ ప్రభుత్వమే చేయించిందన్నారు. తమ పార్టీ కార్యకర్తలను గృహ నిర్బంధం,

# సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఇంట్లో గణేశ్ పూజకు ప్రధాని మోదీ.. చెలరేగిన తీవ్ర రాజకీయ దుమారం

మొదటి పేజీ తరువాయి

ఇందుకు సంబంధించిన వీడియో ఒకటి వైరల్‌గా మారడంపై విపక్షాలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నాయి. ప్రధాని, చీఫ్ జస్టిస్ కలయిక ఆందోళనకర సందేశాన్ని పంపుతోందని విపక్ష నాయకుల్లో ఒక వర్గం ఆరోపించింది. శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ ఠాక్రే) రాజ్యసభ ఎంపీ సంజయ్ రౌత్ స్పందిస్తూ.. ఇలాంటి సమావేశాలు సందేహాలను రేకెత్తిస్తాయని ఆయన వ్యాఖ్యానించారు. శివసేన యూబీటీ, ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన మధ్య వివాదానికి సంబంధించిన కేసు నుంచి భారత ప్రధాన న్యాయమూర్తి తప్పుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వినాయక చవితి ఉత్సవాలు జరుగుతున్నాయని, అయితే ప్రధాని ఇప్పటివరకు ఎంత మంది ఇళ్లకు వెళ్లారో తన వద్ద సమాచారం లేదని అన్నారు. ఢిల్లీలో చాలా చోట్ల గణేశ్ ఉత్సవాలు జరుగుతాయని, అయితే ప్రధాని మాత్రం చీఫ్ జస్టిస్ ఇంటికి వెళ్లారని, ప్రధానమంత్రి, ప్రధాన న్యాయమూర్తి ఇద్దరు కలిసి హారతి ఇచ్చారని అన్నారు. రాజ్యాంగ పరిరక్షకులు, రాజకీయ నాయకులను ఈ విధంగా కలుస్తూ ఉంటే ప్రజలకు సందేహాలు కలుగుతాయని సంజయ్ రౌత్ వ్యాఖ్యానించారు. రాజ్యాంగబద్ధ సంస్థల స్వతంత్రత కేవలం సిద్ధాంతపరంగా ఉంటే సరిపోదని, ఆచరణలో కూడా ఉండాలని ఆర్జేడీ నాయకుడు, రాజ్యసభ ఎంపీ మనోజ్ ఝా వ్యాఖ్యానించారు. గణపతి పూజ అనేది వ్యక్తిగత విషయమని, అయితే ప్రధాని, చీఫ్ జస్టిస్ లాంటి పెద్ద వ్యక్తులు ఫొటోలు బయట పోస్ట్ చేయడానికి అంగీకరిస్తే ఇంకేం చెప్పగలమని, ఆందోళనకర సందేశాన్ని పంపించినట్లేనని అన్నారు. అయితే చీఫ్ జస్టిస్ ఇంట్లో గణేశ్ పూజకు ప్రధాని హాజరుకావడం నేరం కాదని బీజేపీ కౌంటర్ ఇచ్చింది. న్యాయమూర్తులు, రాజకీయ నాయకులు అనేక సందర్భాల్లో వేదికలను పంచుకుంటారని వ్యాఖ్యానించింది. 2009లో నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్ నిర్వహించిన ఇఫ్తార్ విందుకు అప్పటి భారత ప్రధాన న్యాయమూర్తి కేజీ బాలకృష్ణన్ హాజరయ్యారని బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా ప్రస్తావించారు. కాగా చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ నివాసంలో గురువారం జరిగిన గణేశ్ పూజలో పాల్గొనేందుకు ప్రధాని మోదీ వెళ్లారు. ప్రధానికి చంద్రచూడ్ దంపతులు స్వాగతం పలికారు. కార్యక్రమంలో అనంతరం ఎక్స్ వేదికగా ప్రధాని మోదీ స్పందించారు. "సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ గారి నివాసంలో జరిగిన వినాయకుడి పూజలో భాగమయ్యాను. భగవంతుడు గణేశ్ మనందరికీ ఆనందం, ఆరోగ్యం, సిరిసంపదలతో దీవించాలని కోరుకున్నాను" అని రాసుకొచ్చారు. ఒక ఫోటోను కూడా మోదీ షేర్ చేశారు. ఈ ఫొటోలో చీఫ్ జస్టిస్ దంపతులు కనిపించారు. అంతేకాదు ఈ కార్యక్రమానికి సంబంధించిన కూడా వైరల్ అయ్యాయి.

# పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గే ఛాన్స్.. పెట్రోలియం శాఖ కార్యదర్శి సంకేతాలు!

మొదటి పేజీ తరువాయి

కొన్ని వారాల క్రితం బ్యారెల్ చమురు ధర 80 డాలర్లకు పైగా ఉండగా.. ప్రస్తుతం క్రూడాయిల్ ధర 70-72 డాలర్ల స్థాయిలో ట్రేడవుతోంది. మరికొన్ని రోజుల పాటు ఇదే పరిస్థితి కొనసాగితే భారత పౌరులకు త్వరలోనే పెట్రోల్, డీజిల్ ధరల భారం నుంచి ఊరట లభించే అవకాశం ఉంది. ఇదే విషయాన్ని పెట్రోలియం శాఖ కార్యదర్శి పంకజ్ జైన్ సూచనప్రాయంగా వెల్లడించారు. అంతర్జాతీయంగా ధరలు ఇదే స్థాయిలో కొనసాగితే.. ప్రభుత్వరంగ చమురు కంపెనీలు పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించే అవకాశం ఉందని పేర్కొన్నారు. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధర మూడేళ్ల కనిష్ఠానికి చేరింది. 2021 డిసెంబర్ తర్వాత బ్యారెల్ చమురు ధర మంగళవారం 70 డాలర్ల దిగువకు చేరింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో మందగమనం కొనసాగుతుండడమే దీనికి కారణం. క్రూడ్ ధరలు తగ్గిన వేళ చమురు ఉత్పత్తి పెంచాలని ఒపెక్ దేశాలు భావిస్తుండగా.. ఉత్పత్తిని పెంచాలని భారత్ కోరుతోంది. మరోవైపు తక్కువ ధరకు లభిస్తున్న రష్యన్ ఆయిల్‌ను వీలైనంత ఎక్కువగా దిగుమతి చేసుకునేందుకు చమురు కంపెనీలు చూస్తున్నాయని పెట్రోలియం శాఖ కార్యదర్శి పేర్కొన్నారు. దేశంలో సార్వత్రిక ఎన్నికలకు ముందు ఏడాది మార్చిలో పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరలను లీటరుకు రూ.2 చొప్పున ప్రభుత్వం తగ్గించింది. జమ్మూ-కశ్మీర్, హరియాణా రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర వంటి కీలక రాష్ట్రాల ఎన్నికలు కూడా ఉండడంతో మరోసారి పెట్రో ధరల కోతకు అవకాశం ఉందన్నది మార్కెట్ వర్గాల అంచనా వేస్తున్నారు. దేశంలో 90 శాతం పెట్రోల్ పంపుల ప్రభుత్వ అధీనంలోనే ఉండటంతో ప్రైవేట రంగ కంపెనీలు ఆ మేర వాటి ధరలను తగ్గించాల్సి ఉంటుంది.

# నాపై హత్యాయత్నం జరిగింది... విడిచిపెట్టే ప్రసక్తే లేదు

మొదటి పేజీ తరువాయి

అరికెపూడి గాంధీ తన అనుచరులతో కౌశిక్ రెడ్డి ఇంటి ఎదుట బైఠాయించిన సమయంలో ఉద్రిక్తత తలెత్తింది. గాంధీని పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం కౌశిక్ రెడ్డి బయటకు వచ్చి మీడియాతో మాట్లాడారు. నేడు ఉదయం 11 గంటలకు అరికెపూడి గాంధీ ఇంటికి వెళ్లి నిరసన తెలుపుదామని... కేసీఆర్ అభిమానులు, బీఆర్ఎస్ కార్యకర్తలు అందరూ తరలి రావాలని కోరారు. దాడి చేస్తే భయపడి పారిపోయే వ్యక్తిని కాదన్నారు. కాంగ్రెస్ గూండాలు తనపై హత్యాయత్నం చేశారన్నారు. తన ఇంటి కిటికీ అద్దాలు ధ్వంసం చేశారని... ప్లాన్ ప్రకారమే గుడ్లు, టమాటాలు తీసుకువచ్చారని విమర్శించారు. చంపే ప్రయత్నం చేస్తే.. మేమేందో కూడా చూపిస్తాం అని అన్నారు. గూండాలతో వచ్చి దాడి చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. హారతులతో స్వాగతం పలికేందుకు సిద్ధంగా ఉంటే.. తమపై రాళ్ల దాడులు చేస్తారా? అని నిలదీశారు. రాష్ట్రంలో ఒక ఎమ్మెల్యేకే రక్షణ లేదని, సామన్య ప్రజలకు ప్రభుత్వం రక్షణ ఎలా ఇస్తుందని ప్రశ్నించారు. ప్రజాపాలన అంటే ఇదేనా రేవంత్ రెడ్డి? అని నిలదీశారు. ఐదేళ్ల తర్వాత బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని... పార్టీ మారిన నేతల సంగతి అప్పుడు చూస్తామని హెచ్చరించారు. ఐదేళ్ల తర్వాత కేసీఆర్ సీఎం కావడం ఖాయమని, అప్పుడు మీ భరతం పట్టడం కూడా ఖాయమన్నారు. ఇది రాసిపెట్టుకోండన్నారు. ఇప్పుడు పార్టీ మారిన వారందరికీ నాలుగేళ్ళ తర్వాత సినిమా చూపిస్తామన్నారు. ప్రతిపక్షానికి పీఏసీ ఇవ్వడం ఆనవాయతీ అని... తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్షానికి ఇచ్చామన్నారు. ఇప్పుడు హరీశ్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, గంగుల కమలాకర్ దాఖలు చేసిన నామినేషన్లు ఏమయ్యాయో చెప్పాలన్నారు. నామినేషన్ దాఖలు చేయని అరికెపూడి గాంధీకి దొంగచాటున పీఏసీ ఎలా ఇస్తారని నిలదీశారు. అరికెపూడి మాట్లాడిన మాటలను ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానని... మైనంపల్లి హన్మంతరావు అల్వాల్‌లో మీటింగ్ పెట్టి ఇదే విధంగా కేటీఆర్‌ను దూషించారని గుర్తు చేశారు. కానీ 50 వేల ఓట్ల మెజార్టీతో ఓడిపోయారన్నారు. రేపు అరికెపూడికి ఆయన నియోజకవర్గంలోనూ ఇదే గతి పడుతుందన్నారు. ఉప ఎన్నికల్లో కేసీఆర్ నాయకత్వంలో తమ దమ్మేందో చూపిస్తామన్నారు.


# రాహుల్ గాంధీ దేశాన్ని వదిలి వెళ్లిపోవాలి

మొదటి పేజీ తరువాయి

**హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ దేశాన్ని వదిలి వెళ్లిపోవాలని కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఇటాలియన్ పార్టీ అని ఆరోపించారు. హైదరాబాద్‌లోని రాంగోపాల్‌పేటలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యల నుంచి దృష్టి మళ్లించేందుకే బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కొత్త నాటకానికి తెరలేపారన్నారు. రాహుల్ గాంధీ మాట్లాడే మాటలను దేశద్రోహ, సంఘ విద్రోహ శక్తులు సమర్థిస్తుంటాయని, ఇలా సమర్థించడం వెనుక ఆంతర్యం ఏమిటో చెప్పాలని నిలదీశారు. ఉగ్రవాద సంస్థలకు, రాహుల్ గాంధీకి ఏమైనా సంబంధాలు ఉన్నాయా? అని ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఆరు గ్యారెంటీల నుంచి దృష్టి మరల్చేందుకు హైడ్రా పేరుతో నాటకాలు ఆడుతోందని ఆరోపించారు. పేద ప్రజల పట్ల హైడ్రా వ్యవహరిస్తున్న తీరును ఆయన తప్పుబట్టారు. నాడు నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన అధికారులు, ప్రభుత్వ యంత్రాంగంపై చర్యలు తీసుకోవాలన్నారు.

# భారత్-చైనా సంబంధాలపై విదేశాంగ మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి



న్యూఢిల్లీ : చైనాతో బలగాల ఉపసంహరణకు సంబంధించిన సమస్యలు దాదాపు 75 శాతం పరిష్కారం అయ్యాయని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ గురువారం వెల్లడించారు. తూర్పు లడఖ్ సరిహద్దు వివాదంపై మాట్లాడుతూ.. చైనా సైనికీకరణ పెరుగుతుండడం అతిపెద్ద సవాలుగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. స్విట్జర్లాండ్ రాజధాని జెనీవాలో జరిగిన 'జెనీవా సెంటర్ ఫర్ సెక్యూరిటీ పాలసీ' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జూన్ 2020 నాటి గాల్వాన్ వ్యాలీ ఘర్షణలు భారత్-చైనా సంబంధాలను పూర్తిగా దెబ్బతీశాయని జైశంకర్ వెల్లడించారు. సరిహద్దులో హింస ఉండకూడదని, ఒకవేళ ఉద్రిక్త పరిస్థితులు ఉంటే ఇరుదేశాల సంబంధాలపై ప్రభావం చూపుతాయని అన్నారు. కాగా చైనాతో సమస్య పరిష్కారానికి ఇరు దేశాల మధ్య చర్చలు జరుగుతున్నాయని ఆయన వెల్లడించారు. "చర్చలు కొనసాగుతున్నాయి. కొంత మేర మేము పురోగతిని సాధించాం. బలగాల ఉపసంహరణకు సంబంధించిన సమస్యలు 75 శాతం పరిష్కారం అయ్యాయని నేను చెప్పగలను. చేయాల్సిన పనులు కొన్ని ఉన్నాయి" అని ఒక ప్రశ్నకు సమాధానంగా ఆయన స్పందించారు. సరిహద్దులో సైనికీకరణ సమస్యను పరిష్కరించాలని భావించామని, అయితే ఈలోగా గాల్వాన్ ఘర్షణ జరగడంతో మొత్తం సంబంధాలను ప్రభావితం చేశాయని అన్నారు. వివాదానికి పరిష్కారం లభిస్తేనే సంబంధాలు మెరుగుపడతాయని జైశంకర్ వ్యాఖ్యానించారు. సమస్యకు పరిష్కారం లభించి శాంతి నెలకొంటే తాము ఇతర అవకాశాలపై దృష్టిసారిస్తామని చెప్పారు.

# సీఎం చేసిన ద్రోహానికి ఎంతమంది ప్రాణాలు బలిపెట్టాలి

మొదటి పేజీ తరువాయి



పెట్టుబడి సాయం రైతు భరోసా రాక మరికొందరు ప్రాణాలు వదులుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదని మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. కేసీఆర్ రైతును రాజును చేస్తే ఈ కాంగ్రెస్ సర్కార్ ప్రాణాలు తీస్తోందని ఆరోపించారు. రైతు రుణమాఫీ అంతా బోగస్, రైతు భరోసా కూడా బోగస్ అని ఆయన విమర్శించారు. నిన్న... రైతు సురేందర్ రెడ్డి... అటు బ్యాంకులు, ఇటు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా రుణమాఫీ కాకపోవడంతో మేడ్చల్‌లో వ్యవసాయ కార్యాలయం సాక్షిగా ఆత్మహత్య చేసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. తన తల్లికి, తనకు ఉన్న రుణం మాఫీ కాలేదని, తద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన దగాకు బలయ్యాడని పేర్కొన్నారు. నేడు... రైతు సాగర్ రెడ్డి... భార్యాభర్తలిద్దరిలో ఒక్కరికీ రుణమాఫీ కాలేదని, దీంతో ఆయన ఆవేదనతో జగిత్యాలలో పురుగుల మందు తాగి చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడని వెల్లడించారు. తన పేరిట ఉన్న రూ.లక్షన్నర, తన భార్య పేరిట ఉన్న లక్షా 60 వేల రూపాయల రుణంలో ఒక్కరికీ మాఫీ కాలేదని తెలిపారు. రుణమాఫీతో కష్టాలు గట్టెక్కుతాయని ఆయన ఆశలు పెట్టుకున్నారని, కానీ దారుణంగా మోసపోయినట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చేసిన తీరని ద్రోహానికి ఇంకా ఎంతమంది రైతులు ప్రాణాలను బలిపెట్టాలి?, ఏకకాలంలో అందరికీ 2 లక్షల రుణమాఫీ అని ఇచ్చిన మాటతప్పిన సీఎంను ఏం చేయాలి? డిసెంబర్‌లో పెట్టిన డెడ్‌లైన్ సెప్టెంబర్ దాటినా అమలు కాకపోతే దగాపడ్డ అన్నదాతలు ఇంకా ఎవరికి చెప్పుకోవాలి? అని ప్రశ్నల వర్షం కురిపించారు. రూ.49,500 వేల కోట్ల రుణమాఫీలో పావు శాతం కూడా చేయకుండా ప్రభుత్వం చేతులెత్తేసిందని, ఇందుకు రైతన్నలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇంకెంత మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే మీ కళ్ళు చల్లారుతాయి? రేవంత్ రెడ్డి ఢిల్లీ యాత్రలు చేయటం కాదు రాష్ట్రంలో ఏం జరుగుతుందో చూడాలని సూచించారు. రైతులు కూడా ఆత్మహత్యలు చేసుకోవద్దని, ధైర్యంగా ఉండాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

# రేవంత్, పోలీసులకు హరీశ్ రావు హెచ్చరిక

మొదటి పేజీ తరువాయి



హైదరాబాద్ నగరంలో పట్టపగలు ఎమ్మెల్యే ఇంటిపై జరిగిందని మండిపడ్డారు. ఈ దాడి రేవంత్ ప్రభుత్వమే చేయిచిందన్నారు. తమ పార్టీ కార్యకర్తలను గృహ నిర్బంధం, అరెస్టు చేశారన్నారు. కానీ,పైలెట్,ఎస్కార్ట్ ఇచ్చి తమమ్మెల్యే ఇంటిపై కాంగ్రెస్ వాళ్ళను దాడికి పంపారని హరీశ్ రావు మండిపడ్డారు. కొండాపూర్‌లోని కౌశిక్ రెడ్డి నివాసం వద్దకు వెళ్లిన హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. ఇదేం ప్రజా స్వామ్యం, ఇదేం ప్రజా పాలన? ఇదేం ఇందిరమ్మ రాజ్యం అని నిలదీశారు. సిద్దిపేటలో నా క్యాంపు కార్యాలయంపై దాడి జరిగింది. ఖమ్మంలో వరద భాధితుల పరామర్శకు వెళ్తే మాపై దాడి చేశారు అని మండిపడ్డారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానని చెప్పింది గాంధీ కాదా? అని హరీశ్ రావు ప్రశ్నించారు. తమ పార్టీ ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లోకి చేర్చుకోవడమే కాకుండా.. వారిని ఉసిగొల్పి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలపై దాడులు చేయించడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. కాంగ్రెస్ విద్రోహ, వికృత, అప్రజాస్వామిక వైఖరిని ఖండిస్తున్నామన్నారు. మా ఎమ్మెల్యేను హౌస్ అరెస్టు చేసి, పోలీసులు ఏం చేస్తున్నారని హరీశ్ రావు ప్రశ్నించారు. కౌశిక్ రెడ్డిపై దాడి రేవంత్ రెడ్డి చేయించారని ఆరోపించారు. ఏసీపీ, సీఐని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ హైదరాబాద్ నగరంలో శాంతిభద్రతలు కాపాడారు. పెట్టుబడులు స్వర్గధామంగా హైదరాబాద్‌ను కేసీఆర్ చేశారని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపుతప్పాయి. హైదరాబాద్ ప్రతిష్ట దెబ్బ తింటుంది. హైదరాబాద్ నగరంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం కుదేలైంది. ఇది రేవంత్ రెడ్డి వైఫల్యం. రాష్ట్రాన్ని రేవంత్ రెడ్డి ఏం చేయదలుచుకున్నారని హరీశ్ రావు ప్రశ్నించారు. రాష్ట్రంలో తొమ్మిది కమ్యూనల్ ఘటనలు చోటుచేసుకున్నాయి. తొమ్మిది నెలల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అప్రతిష్టపాలైందన్నారు. మా సహనాన్ని చేతగానితనంగా భావించవద్దంటూ హరీశ్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తమకు తెలంగాణ ప్రజలు,హైదరాబాద్ ముఖ్యమని అన్నారు. పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి విషయంలో స్పీకర్ స్పందించాలి. కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దాడిని అడ్డుకోని పోలీసులపై తాము అధికారంలోకి వచ్చిన తర్వాత చర్యలుంటాయని హెచ్చరించారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదన్నారు. మాటల్లో ప్రజా పాలన...రాహుల్ గాంధీ చేతుల్లో రాజ్యాంగం. కాంగ్రెస్ రాజ్యాంగ పరిరక్షణ అంటే ఇదేనా రాహుల్ గాంధీ? అని హరీశ్ రావు ప్రశ్నించారు. రేవంత్ రెడ్డిని రాహుల్ గాంధీ మందలిస్తారా లేదా చెప్పాలన్నారు. రాహుల్ గాంధీకి రాజ్యాంగంపై నమ్మకం ఉంటే పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ దోపిడీ,మోసాలు, ఆరు గ్యారెంటీల గారడీని దేశంలోని ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లో పర్యటించి వివరిస్తామని హరీశ్ రావు చెప్పారు. సైబారాబాద్ సీపీకి కౌశిక్ రెడ్డి ఫిర్యాదు చేస్తారని చెప్పారు.

## "బతకడానికి వచ్చినవాళ్లు" అన్న కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలపై

# కేసీఆర్ సమాధానం చెప్పాలి

మొదటి పేజీ తరువాయి

ఆయన ఢిల్లీలో మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. కౌశిక్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలపై కేసీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పీఏసీ పదవిని తాము ప్రతిపక్షానికే ఇచ్చామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అసెంబ్లీ చివరి రోజు బీఆర్ఎస్ సభ్యుల సంఖ్యను స్పీకర్ ప్రకటించారని, అప్పుడు ఆ పార్టీ ఎందుకు అభ్యంతరం చెప్పలేదని ప్రశ్నించారు. అలాగే 2019 నుంచి అక్బరుద్దీన్ ఒవైసీ పీఏసీ చైర్మన్‌గా ఉన్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రతిపక్షంగా ఉండగా అక్బరుద్దీన్‌కు ఆ పదవిని ఎలా ఇచ్చారో చెప్పాలని నిలదీశారు.

సీతారాం ఏచూరి మృతిపై సంతాపం

సీతారాం ఏచూరి మృతిపై సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన పోరాటాలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకం అన్నారు. ఆయన మృతి దేశ రాజకీయాలకు తీరని లోటు అన్నారు. నాలుగు దశాబ్దాలుగా దేశ రాజకీయాల్లో క్రియాశీలకంగా పని చేశారని గుర్తు చేసుకున్నారు.

# వాళ్ల పేర్లు ఎత్తడం కూడా అనవసరం

మొదటి పేజీ తరువాయి

నందమూరి బాలకృష్ణ రూ.50 లక్షలు, సిద్ధు జొన్నలగడ్డ రూ.15 లక్షలు, విష్వక్సేన్ రూ.5 లక్షలు ఏపీ సీఎం రిలీఫ్ ఫండ్ కు విరాళంగా ప్రకటించారు. కాగా, ఈ విరాళం తాలూకు చెక్ లు అందించేందుకు బాలయ్య, సిద్ధు జొన్నలగడ్డ, విష్వక్సేన్ నేడు హైదరాబాద్ నుంచి విజయవాడ వచ్చారు. గన్నవరం ఎయిర్ పోర్టులో బాలకృష్ణను మీడియా పలకరించింది. ఈ సందర్భంగా ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఏపీలో వరదలు ప్రభుత్వ సృష్టి అని చెబుతున్నారని, ఇంతకంటే హాస్యాస్పదం ఉంటుందా? అని బాలయ్య వ్యాఖ్యానించారు. వరదలపై లేనిపోని రచ్చ చేశారని, వాళ్ల పేర్లు ఎత్తడం కూడా అనవసరమని అన్నారు. ఇంతకుమించి దీనిపై ఏమీ మాట్లాడలేమని పేర్కొన్నారు. ఏపీలో వరద బాధితుల పరిస్థితి చూసి చలించిపోయి తాము విరాళాలు ప్రకటించామని, ఆ విరాళాన్ని ప్రభుత్వానికి అందించేందుకు నేడు రాష్ట్రానికి వచ్చామని బాలకృష్ణ వెల్లడించారు. యువ నటులు సిద్ధు జొన్నలగడ్డ, విష్వక్సేన్ వంటి వారు విరాళాలు అందించేందుకు ముందుకు రావడం అభినందనీయం అని వివరించారు. గతంలో ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు నందమూరి తారకరామారావు గారు ప్రజల కోసం జోలె పట్టారని బాలకృష్ణ గుర్తు చేశారు. రాష్ట్రంలో ఒక ప్రాంతంలో విపత్తు సంభవిస్తే, అన్ని ప్రాంతాల వారిని ఏకం చేసి ఎన్టీఆర్ సాయపడేవారని వివరించారు.

# ప్రకాశం బ్యారేజీని సందర్శించిన కేంద్ర బృందం

మొదటి పేజీ తరువాయి

**అమరావతి :** ప్రకాశం బ్యారేజీని కేంద్ర బృందం సందర్శించింది. భారీ వర్షాలు, వరదల కారణంగా తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో భారీ నష్టం సంభవించింది. ఇటీవల కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఏపీ, తెలంగాణలలో ఏరియల్ సర్వే నిర్వహించారు. ఈరోజు కేంద్రబృందం బ్యారేజీని పరిశీలించింది. బ్యారేజీ నీటి ప్రవాహం తదితర విషయాలను జలవనరుల శాఖ అధికారులు కేంద్ర బృందానికి వెల్లడించారు. ఈఎన్‌సీ వెంకటేశ్వర్లు ఇందుకు సంబంధించిన వివరాలను అందించారు. ఈ నెల 1న రికార్డ్ స్థాయిలో 11.43 లక్షల క్యూసెక్కుల వరద వచ్చిందన్నారు. కృష్ణా నది పరీవాహక ప్రాంతంలో పరిస్థితి, ముంపునకు సంబంధించిన వివరాలను ఈ బృందం దృష్టికి తీసుకువెళ్లారు.

ధవళేశ్వరం వద్ద కొనసాగుతున్న రెండో ప్రమాద హెచ్చరిక

ధవళేశ్వరం వద్ద గోదావరి ప్రవాహం 15.30 అడుగులుగా నమోదైంది. ఇక్కడి నుంచి సముద్రంలోకి 15.24 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఇక్కడ రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. కోనసీమలో లంక గ్రామాలు ఇంకా ముంపులోనే ఉండటంతో

## జగన్, చంద్రబాబులను టార్గెట్ చేసి

# రైతుల పరిహారంపై వైఎస్ షర్మిల నయా డిమాండ్!



మొదటి పేజీ తరువాయి

ఏలేరు రైతులను నిండా ముంచిందని, వేల ఎకరాలు నీట మునిగాయని వైఎస్ షర్మిల పేర్కొన్నారు. దీనికి కారణం రాష్ట్ర ప్రభుత్వాలే అని, గత వైసీపీ ప్రభుత్వం, ప్రస్తుత ఎన్డీయే కూటమి ప్రభుత్వం అన్నారు. ఏలేరు మరమ్మత్తుల మీద ఎవరు దృష్టి పెట్టలేదని అసహనం వ్యక్తం చేశారు. మరమ్మత్తులు లేక రైతులు దారుణంగా నష్టపోయారన్నారు.

రైతుల నష్టానికి సమాధానం చెప్పాలి

ఒక్కో రైతు ఇప్పటి వరకు 30 వేల వరకు పెట్టుబడి నష్టపోయారని, పెట్టిన పెట్టుబడి మొత్తం వరదపాలు అయిందని పేర్కొన్నారు వైఎస్ షర్మిల. ఈ నష్టానికి ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. వైఎస్ఆర్ హయాంలో ఏలేరు ఆధునీకరణ పనులు చేపట్టారని, 135 కోట్లు కూడా విడుదల చేసి పనులు కూడా మొదలు పెట్టారని,వైఎస్ఆర్ చనిపోయాక ఏలేరు ఆధునీకరణ పై ఎవరు దృష్టి పెట్టలేదని విమర్శలు గుప్పించారు.

జగన్ మీద బాబు, బాబు మీద జగన్ ఆరోపణలు .. కానీ ఇద్దరూ దోషులే

ఇప్పుడు బాబు జగన్ తప్పిదమే అంటున్నాడు.. జగన్ బాబు తప్పిదం అంటున్నారు.. బాబు హయాంలో ఆధునీకరణ పనులు ఎందుకు చేయలేదు ? అని ప్రశ్నించారు. గత 10ఏళ్లుగా ఏలేరు ఆధునీకరణపై ఇద్దరికీ పట్టింపు లేదని తేల్చి చెప్పారు.జగన్ హయాంలో ప్రాజెక్టులను గాలికి వదిలేశారని, తట్టెడు మట్టి కూడా తియ్యలేదన్నారు. డ్యాంలు కొట్టుకు పోతున్నా జగన్ కి పట్టింపు లేదన్నారు. నిర్లక్ష్యం ఫలితం రాష్ట్ర వ్యాప్తంగా 6లక్షల ఎకరాలకు నష్టం జరిగిందన్నారు.

ఎకరానికి 25 వేలు ప్రకటించాలి

చంద్రబాబు ఎకరాకు 10 వేల పరిహారం ఇస్తానన్నారని, అయితే 10 వేలు ఇస్తే ఏ మూలకు చాలుతుందో చెప్పాలన్నారు. కనీసం ఎకరాకు 25 వేల పరిహారం ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. జగన్ హయాంలో ఎకరాకు 4 వేల పరిహారం అని మోసం చేశాడని, జగన్ చేసిన మోసం మళ్ళీ బాబు చెయ్యొద్దన్నారు.

తక్షణ పరిహారం ఇవ్వాలి

ఎన్డీయే ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో జరిగిన నష్టంపై వెంటనే పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్డీయే ప్రభుత్వానికి రాష్ట్రం అంటే చిన్న చూపని ఆరోపించారు. రైతుల నష్టంపై పర్యటనకు రావాలని, రైతులకు అండగా ఉండాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు .

# రైతుల భాగస్వామ్యంతో ఎంఎస్ఎంఈ పార్కులు.. చంద్రబాబు సంచలన నిర్ణయాలు!!

మొదటి పేజీ తరువాయి

సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ, ఆహార శుద్ధి పరిశ్రమల శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు.

రైతుల భాగస్వామ్యంతో వారే ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేసుకునేలా కసరత్తు

అనేక సవాళ్లతో దెబ్బతిన్న ఈ రంగాన్ని సరికొత్త విధానాల ద్వారా మళ్లీ గాడిన పెడతామని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఎంఎస్ఎంఈ పార్కులను త్వరితగతిన పూర్తి చేసి వసతులు, సౌకర్యాలు కల్పించి పరిశ్రమల ఏర్పాటును వేగవంతం చేస్తామని పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో రైతుల భాగస్వామ్యంతో వారే ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేసుకునే అంశంపై కసరత్తు చేయాలని సిఎం పేర్కొన్నారు.

ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటులోను రైతుల భాగస్వామ్యం

భూములు కలిగిన రైతులు, ప్రైవేటు భాగస్వామ్యంతో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల కోసం పార్కులు ఏర్పాటుచేసుకునే విధానాన్ని అమల్లోకి తేవాలని సీఎం చంద్రబాబు సూచించారు. రాజధానిలో ఎలాగైతే రైతు భాగస్వామ్యంతో వారికి లబ్ధి చేకూర్చామో...అదే తరహా విధానాన్ని ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటులోను అవలంబించాలన్నారు. పూణె వంటి చోట్ల ఇలాంటి విధానం అమల్లో ఉందని అధికారులు పేర్కొన్నారు. దీంతో ఈ విధానాలను పరిశీలించి రాష్ట్రంలో మెరుగ్గా అమలు చేయాలన్నారు చంద్రబాబు.

పరిశ్రమలకు సులభంగా అనుమతులు

పరిశ్రమల ఏర్పాటులో అర్థంలేని నిబంధనలు తొలగించాలని, సులభంగా అనుమతులు ఇవ్వాలని సిఎం అదేశించారు. అంతేకాదు ఆటోమేటిక్ గా అనుమతులు పొందే విధానాన్ని అమల్లోకి తేవాలన్నారు. ప్యాకింగ్, డిజిటల్ కామర్స్, మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తే చిన్న పరిశ్రమల ఉత్పత్తులకు డిమాండ్ లభిస్తుందని అన్నారు. డ్వాక్రా సంఘాల వంటి వాటిని ఎంఎస్ఎంఇలతో అనుసంధానం చేయాలన్నారు.

నిర్మాణంలో ఉన్న 7 క్లస్టర్ లను పూర్తి చెయ్యాలి

. ఆటోనగర్లను మోడ్రనైజేషన్ చేయాలని, ఎలక్ట్రిక్ వెహికిల్స్ కు సర్వీస్ అందించే విధంగా నైపుణ్యం పెంచాలని సిఎం అన్నారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న 7 క్లస్టర్ లను పూర్తి చెయ్యాలన్నారు. ఎంఎస్ఎంఈకి క్రెడిట్ గ్యారెంటీకి రూ. 100 కోట్లు కేటాయిస్తామని సిఎం తెలిపారు. విశ్వకర్మవంటి కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా వ్యాపారులకు రుణాలు, ప్రోత్సాహకాలు, ట్రైనింగ్ అందేలా చూడాలని అన్నారు.

ఆహార శుద్ధి పరిశ్రమకు రాష్ట్రంలో అపార అవకాశాలు

రాష్ట్రంలో ఆహారశుద్ధి రంగంపై సిఎం సమీక్ష చేశారు. ఫుడ్ ప్రాసెసింగ్ కు రాష్ట్రంలో అపార అవకాశాలు, అనువైన పరిస్థితులు ఉన్నాయని ముఖ్యమంత్రి అన్నారు. హార్టికల్చర్, ఆక్వా కల్చర్ ఉత్తత్తులకు...ఆహార శుద్ధి పరిశ్రమ ద్వారా ఆదాయాలు పెరుగుతాయని సిఎం అన్నారు. రైతులు తాము పండించే పంటలకు వాళ్లే వాల్యూ ఎడిషన్ ఇచ్చుకునే పరిస్థితి కల్పించే విధంగా పాలసీ తీసుకురావాలని సిఎం అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగాన్ని ఎంఎస్ఎంఈలతో అనుసంధానం చేసి గ్రామాల్లో ప్రోత్సాహం ఇచ్చే విధంగా విధానాలు తీసుకురావాలని సూచించారు.

## ఆ ఆఫీసుకో దండం-తిరిగిచ్చేసిన పవన్-చంద్రబాబుకు లేఖ..!



**అమరావతి :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. విజయవాడలో ప్రభుత్వం తనకు కేటాయించిన క్యాంప్ ఆఫీసును తిరిగి ఇచ్చేశారు. ఈ మేరకు ఇవాళ సీఎం చంద్రబాబుకు ఓ లేఖ రాశారు. తనకు మరో క్యాంపు కార్యాలయం ఉన్నందున దీన్ని తిరిగి ఇచ్చేస్తున్నట్లు ఇందులో తెలిపారు. విజయవాడ నగరంలో ఇంత విశాలమైన క్యాంపు కార్యాలయం తనకు కేటాయించినందుకు చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టగానే పవన్ కళ్యాణ్ కు విజయవాడలోని జలవనరులశాఖకు చెందిన గవర్నర్ పేట క్యాంపు కార్యాలయాన్ని కేటాయించారు. అయితే మొదట్లో ఇక్కడకు వచ్చిన పవన్.. ఆ తర్వాత మాత్రం క్రమంగా దూరమయ్యారు. ప్రస్తుతం మంగళగిరిలోని తన నివాసంలోనే ఎక్కువగా ఉంటున్న పవన్ కళ్యాణ్.. విజయవాడ క్యాంపు కార్యాలయాన్ని వదిలేయాలనే నిర్ణయానికి వచ్చారు. ఈ మేరకు చంద్రబాబుకు లేఖ రాశారు. ఫర్నిచర్ తో సహా భవనం వెనక్కి ఇచ్చేస్తున్నట్లు పవన్ అందులో తెలిపారు. వాస్తవానికి ఈ క్యాంపు కార్యాలయానికి నెగెటివ్ సెంటిమెంట్ ఉంది. ఇందులో గతంలో ఉన్న మంత్రులంతా ఆ తర్వాత ఎన్నికల్లో ఓటమి పాలై పదవులు కోల్పోయారు. వీరిలో కొందరు రాజకీయంగా అప్రాధాన్యంగా మారిపోయారు కూడా. వీరిలో టీడీపీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, వైసీపీ మంత్రులు బొత్స సత్యనారాయణ, అనిల్ కుమార్ యాదవ్ ఉన్నారు. వీరంతా తమ హయాంలో ఈ ఆఫీసునే నివాసంగా మార్చుకుని ఉన్నారు. కానీ ఆ తర్వాత రాజకీయంగా దెబ్బతిన్నారు. దీంతో వాస్తుపరంగా మంత్రులకు బెజవాడ క్యాంపు కార్యాలయం కలిసి రాదనే ప్రచారం ఉంది.

# ప్రభుత్వ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

హైదరాబాద్ : రాష్ట్రంలోని కోటి మహిళలను కోటీశ్వరులుగా మార్చడానికి మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించడంతో పాటు మహిళలు 17 రకాల వ్యాపారాలు చేసుకోవడానికి ప్రభుత్వం రుణాలను మంజూరు చేస్తున్నదని మంత్రి సీతక్క అన్నారు. గురువారం ములుగు మండలం మల్లంపల్లి గ్రామంలోని ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా ఎస్‌హెచ్‌జీ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ మహాలక్ష్మి మిల్క్ పార్లర్, కోమలి డిజిటల్ స్టూడియో, బుక్ స్టాల్, జిరాక్స్, ఇంటర్నెట్ సెట్ సెంటర్, సునిత ఎంబ్రాయిడరీ వర్క్స్, శ్రీ వెంకటేశ్వర కిరాణం జనరల్ స్టోర్‌లను ప్రారంభించారు. అలాగే పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ములుగు జిల్లాలో 20 ఎకరాల స్థలంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసి మహిళలు ఒక అప్పగిస్తామన్నారు. వడ్డీ లేని రుణాలను తీసుకుంటున్న మహిళలు సకాలంలో అప్పు చెల్లించాలని, తిరిగి పెద్ద మొత్తంలో అప్పు కోరిన మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ములుగు జిల్లాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి అన్ని పార్టీల నాయకులు ముందుకు రావాలన్నారు.



## పోతులబొగుడ గ్రామ నీటి సమస్య తీర్చిన ఆపద్బాంధవుడు

### శివంపేట్ మండల్ పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి



నర్సాపూర్ **(గౌతమ్ న్యూస్):** శివంపేట్ మండలం పోతులబొగుడ గ్రామంలో గ్రామ ప్రజలు మాకు నీటి సమస్య ఉందని చెప్పడంతో గత కొన్ని రోజుల క్రితం బోరు వేయించడం జరిగింది. ఈరోజు గ్రామ ప్రజల మాట కొరకు తన సొంత నిధులతో అక్షరాల 40000 రూపాలతో బోరు సింగల్ పేస్ మోటర్, షటర్, కేబుల్, పైప్ గ్రామస్తులు ద్వారా గ్రామానికి పంపించి నీటి సమస్య తీర్చిన ఆపద్బాంధవుడు శివంపేట్ మండల్ పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి అన్నగారి గ్రామస్తులు సంతోషంతో కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మంద ప్రవీణ్, సిద్దిరములు, పందుల వెంకట్ ,కృష్ణ గౌడ్ ,గద్దె బాబు, కుశం రాములు , గడ్డం కుమార్ ,మనేపల్లి నర్సింలు, సురేష్ రాము, మంద బాల్ రాజు, మంద మహేష్, మంద వేణు, మంద నవీన్ కుమార్ ,మంద సంజీవ, మంద నవీన్, మంద విష్ణు, మరియు పోతులబోగూడ గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది

## శివంపేట్ తహాశీల్దార్ ను సన్మానించిన ప్రెస్ క్లబ్ సభ్యులు



నర్సాపూర్ **(గౌతమ్ న్యూస్):** మెదక్ జిల్లా శివ్వంపేట మండల నూతన తహాశీల్దార్ కమలాద్రిని శివ్వంపేట మండల అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజిత్ ఆధ్వర్యంలో శివ్వంపేట ప్రెస్ క్లబ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి తహసిల్దార్ ను సన్మానించారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గోవింద్ చారి ఉపాధ్యక్షులు బి నర్సింలు గౌడ్ కార్యదర్శి రాజిపేట నాగేష్ కొండ సంపత్ చారి ఎస్ వెంకటేశం కోశాధికారి షబ్బీర్ ఆనంద్ డి సంతోష్ కే సత్యనారాయణ గౌడ్ గణేష్ చారి ఎండి ఖదీర్ బాలు నాయక్ పి పద్మాచారి సందీప్ రాజిపేట శ్రీకాంత్ ప్రవీణ్ ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

## గ్రామాలలో ప్రభుత్వ వైద్య శిబిరాలు



నల్లబెల్లి**(గౌతమ్ న్యూస్):** మండలంలోని నల్లబెల్లి ప్రాథమిక వైద్యశాల తో పాటు మేడపల్లి ప్రాథమిక వైద్యశాల పరిధిలోని గ్రామాలలో నిరంతరం ప్రభుత్వ వైద్య శిబిరాలు కొనసాగుతున్నాయి ఇందులో భాగంగా మండలంలోని రుద్రగూడెం శివారు చిన్న తండాతో పాటు నందిగామ రేలకుంట గ్రామాలలో వైద్యాధికారులు రవీందర్ పి.బి ఆచార్యులు వైద్య శిబిరాలు నిర్వహించి గ్రామస్తులకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించడంతోపాటు మందుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు తరచు వేడి చేసి చల్లార్చిన నీటినే త్రాగాలని పేర్కొన్నారు సీజన్లో వచ్చే వ్యాధులు డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా లాంటి వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు గ్రామాలలో దోమల పుట్టకుండా కుట్టకుండా ముందస్తు ప్రణాళికలు తయారు చేసి పంచాయతీ సిబ్బందితో వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని వారు సూచించారు ఎప్పటికప్పుడు వేడి ఆహారాన్ని భుజించి పరిసరాల్లో మురికినీరు నిలువ ఉండకుండా చూడాలన్నారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## గ్రామాలలో ప్రభుత్వ వైద్య శిబిరాలు




నల్లబెల్లి **(గౌతమ్ న్యూస్):** మండలంలోని నల్లబెల్లి ప్రాథమిక వైద్యశాల తో పాటు మేడపల్లి ప్రాథమిక వైద్యశాల పరిధిలోని గ్రామాలలో నిరంతరం ప్రభుత్వ వైద్య శిబిరాలు కొనసాగుతున్నాయి ఇందులో భాగంగా మండలంలోని రుద్రగూడెం శివారు చిన్న తండాతో పాటు నందిగామ రేలకుంట గ్రామాలలో వైద్యాధికారులు రవీందర్ పి.బి ఆచార్యులు వైద్య శిబిరాలు నిర్వహించి గ్రామస్తులకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించడంతోపాటు మందుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు తరచు వేడి చేసి చల్లార్చిన నీటినే త్రాగాలని పేర్కొన్నారు సీజన్లో వచ్చే వ్యాధులు డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా లాంటి వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు గ్రామాలలో దోమల పుట్టకుండా కుట్టకుండా ముందస్తు ప్రణాళికలు తయారు చేసి పంచాయతీ సిబ్బందితో వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని వారు సూచించారు ఎప్పటికప్పుడు వేడి ఆహారాన్ని భుజించి పరిసరాల్లో మురికినీరు నిలువ ఉండకుండా చూడాలన్నారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## సింగరేణిలో 46వ బ్యాచ్ సెక్యూరిటీ సిబ్బందికి ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణ తరగతులు ముగింపు

### ముఖ్యఅతిథిగా సింగరేణి జిఎం సెక్యూరిటీ కె.శ్రీనివాసరావు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : సింగరేణి యస్ అండ్ పిసి ట్రైనింగ్ సెంటర్ నందు 46 వ బ్యాచ్ సెక్యూరిటీ సిబ్బంది ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమం లో కె. శ్రీనివాసరావు, జనరల్ మేనేజర్ (సెక్యూరిటీ) మాట్లాడుతూ మన సింగరేణిలో అత్యధిక మరణాలు కేవలం రోడ్డు ప్రమాదాల వల్లే జరుగుతున్నాయి అని, ప్రస్తుత కాలంలో చాలా మరణాలు కేవలం రోడ్డు ప్రమాదాల వల్లే జరుగుతున్నాయి అని, రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన లేక, ట్రాఫిక్ సమస్యలు ఏర్పడి, సకాలంలో గమ్యాన్ని చేరుకోలేక పోతున్నామని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలపై, ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన పెంచుకోవాలి అని, శిక్షణా కాలంలో నేర్చుకున్న అన్ని అంశాలు విధులలో అన్వయిస్తూ, యస్ - పిసి విభాగము పేరు ఇనుమడింప చేయాలని తెలియజేశారు. అనంతరం ఉత్తమ ట్రైనీలుగా ఎంపిక కాబడిన యస్.రాంమోహన్ రావు,యస్. శ్రీనివాస్ కు బహుమతులు అందజేశారు. సెక్యూరిటీ సిబ్బంది తరపున ముఖ్య అతిథి చేతుల మీదుగా జ్యోతి అనాథ వృద్ధుల శరణాలయ నిర్వాహకులకు నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో యం.డి. జాకీర్ హుస్సేన్, ట్రైనింగ్ అధికారి, కె. సత్యనారాయణ, ట్రైనింగ్ ఇన్ స్పెక్టర్, ట్రైనింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాల్వంచలో రూ.5.63 కోట్లతో రెండు సబ్‌స్టేషన్‌ల నిర్మాణానికి ఆమోదం

### కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ మండలంలోని శ్రీనివాసా కాలనీ, పాండురంగాపురం గ్రామాల్లో 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ల నిర్మాణానికి పరిపాలనా, సాంకేతిక ఆమోదం లబించిందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. గురువారం అయన ఇందుకు సంబందించిన వివరాలు వెల్లడించారు. శ్రీనివాస కాలనీ, పాండురంగాపురంలో సబ్‌స్టేషన్‌లు ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలోని అంతరాయాలు తగ్గి, పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను తీర్చడం సులభతరం అవుతుందని తెలిపారు. శ్రీనివాస కాలనీ, పాండురంగాపురం గ్రామాల్లో 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ల ఏర్పాటుకు త్వరలో ప్రారంభం అవుతుందని, శ్రీనివాస కాలనీలో 5 ఎంవీఏ పవర్ నాలుగు ట్రాన్స్ఫార్మర్లు నాలుగు 11 కేవీ ఫీడర్లతో సబ్‌స్టేషన్ నిర్మించడం జరుగుతుందని, దీని ద్వారా వేంకటేశ్వర హిల్స్ కాలనీ, శ్రీనివాస కాలనీ, అయ్యప్పనగర్, మరియు పేటచెరువు ప్రాంతాలకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించనుంది. ఈ ప్రాజెక్టు కోసం రూ. 2.19 కోట్ల నిధులు కేటాయించారని తెలిపారు. అదేవిధంగా, పాండురంగాపురంలో ఏర్పాటు చేయబోయే సబ్‌స్టేషన్ కోసం కూడా 5 ఎంవీఏ నాలుగు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ 11 కేవీ ఫీడర్లతో పాటు పాండురంగాపురం, నర్సంపేట, ప్రభాత్‌నగర్, యెల్లందులపాడు ప్రాంతాలకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించేందుకు రూ. 3.43 కోట్ల నిధులు కేటాయించారని, మొత్తం రెండు సబ్స్టేషన్ల నిర్మాణానికి రూ.5.63 కోట్లు నిధులు మంజురైయ్యాయని తెలిపారు.

**పాల్వంచ వరద బాధితులకు రూ.15.18 లక్షల సాయం.**

పాల్వంచలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం మంజూరు చేసిందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. 92 మంది వరద బాధిత కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ. 16,500 చొప్పున నష్టపరిహారం అందించడం జరిగింది. పాల్వంచ మండలంలోని ఉల్వనూర్, కొట్టూరు, లక్ష్మిదేవిపల్లి గ్రామాలకు, అదేవిధంగా పాల్వంచ మునిసిపాలిటీలోని ఇందిరానగర్ కాలనీ, శివనగర్, ఒడ్డుగూడెం, వనమా కాలనీలలో మొత్తం 92 కుటుంబాలకు కలిపి రూ. 15,18,000 రూపాయల ఆర్థిక సాయం అందజేయడం జరిగిందని కూనంనేని తెలిపారు.

# మానుకోటలో మహా అన్నదాన కార్యక్రమం

మానుకోట జిల్లా **(గౌతమ్ న్యూస్):** మానుకోట జిల్లా కృష్ణ కాలనీ, సిగ్నల్ కాలనీలలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా కృష్ణ కాలనీలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నప్రసాద కార్యక్రమంనికి ముఖ్య అతిథిగా మున్సిపాల్ కౌన్సిలర్ అజయ్ సారధి పాల్గొన్నారు. అన్న ప్రసాద కార్యక్రమంలో పసునూటి శ్రీనివాస్, గండి అజయ్ రెడ్డి, నునావత్ నవీన్, కోకిల, పసునూటి విజయ్ కుమార్, భూక్యా స్రవంతి మోహన్, గుజరాతి శారద, హర్షవర్ధన్, మణిందర్, రాజేష్, రెహాన్, సిద్ధు, కిరణ్, మణికంత,



ఆధ్వర్యంలో ఘనంగా ఈ అన్న ప్రసన్న కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అదేవిదంగా వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని నర్సంపేట ఇల్లందు బైపాస్ లకు అనుకొని ఉన్న 15వ వార్డు రెడ్యా నాయక్ కాలనీలోని మరియు 30 వ వార్డు దాసరి బజార్ లోని వినాయక నవరాత్రి ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమానికి హాజరై, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రముఖ న్యాయవాది చుక్కల ఉదయ్ చందర్, మరియు టిపిసిసి ఎస్టీ సెల్ అధికార ప్రతినిధి గుగులోతు వెంకట్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి హరి నాయక్, మహబూబాబాద్ అర్బన్ ఓబీసీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల వీరభద్ర గౌడ్, మహబూబాబాద్ జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు సంపంగి రామచంద్రు, బడేటి కర్ణాకర్ కొత్త యుగంధర్, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





**మహా అన్నదాన ఆహ్వానం**

మహబూబాబాద్ 26వ వార్డు కాకతీయ కాలనీ లో కాకతీయ యూత్ అసోసియేషన్ మహబూబాబాద్ ఆధ్వర్యంలో గత 25 సంవత్సరాలుగా మట్టి గణపతిని మాత్రమే ప్రతిష్టించడం జరుతుంది. ఎంతో పవిత్రమైన పూజలు అందుకుంటున్న ఆ మహా గణనాడుడి వద్ద 12/09/2024 న మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించడాం జరుగుంది. కావున ప్రజలు మీడియా మిత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రతీ ఒక్కరూ తమ కుటుంబ సమేతంగా వచ్చి అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ఒక్క మహా అన్నదాన కార్యక్రమంలో తీర్థ ప్రసాదాలను స్వీకరించి ఆ గణనాడుడి ఆశిషులు పొందాలని కోరుకుంతున్నాం అని అన్నారు.

# దేశం కమ్యూనిస్టు యోధుడిని మార్క్సిస్టు మేధావిని కోల్పోయింది

### ఏచూరి మరణం భారత కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు.

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి .

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : సిపిఎం అఖిల భారత కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం వలన దేశం ఒక కమ్యూనిస్టు యోధుడిని కోల్పోయిందని భారత కమ్యూనిస్టు ఉద్యమానికి ఏచూరి మరణం తీరని లోటుని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. స్థానిక మంచి కంటి భవన్లో ఏచూరి సంతాప సభ జరిగింది ముందుగా ఏచూరి చిత్రపటానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి ,సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం మల్లు లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థి దశలోనే వామపక్ష భావజాలానికి ఆకర్షితులై తన తుది శ్వాస విడిచే వరకు ఎర్రజెండా నీడలో పయనించడమే కాకుండా ఎంతో మందిని ప్రభావితం చేసిన గొప్ప కమ్యూనిస్టుగా కామ్రేడ్ ఏచూరి కీర్తిని గడించాడని ఆమె కొనియాడారు కేవలం జాతీయ నాయకుడిగానే కాకుండా అంతర్జాతీయంగా జరిగే పరిణామాల్లో జోక్యం చేసుకొని అంతర్జాతీయ కమ్యూనిస్టుగా కూడా ఏచూరి పేరు సంపాదించారని ఆమె అన్నారు. పార్లమెంటు సభ్యుడిగా తన సమయం అంతా దేశం ఎదుర్కొంటున్న సమస్యలు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ప్రజా గొంతుకగా రాజ్యసభలో నిలిచారని ఆమె అన్నారు. నేటి తరం యువ కమ్యూనిస్టులకు




సీతారామయ్య చూరి ఆదర్శమని ఆమె కొనియాడారు. వామపక్ష మేధావిగా ఎన్నో సమస్యలకు పరిష్కారం మార్గాలు చూపగల సామర్థ్యం ఉన్న గొప్ప కమ్యూనిస్టు నాయకుడనీ అన్నారు. బిజెపి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా లౌకిక పార్టీలను ఏకం చేసి బిజెపిని ఒంటరిపాటి చేయడంలో కామ్రేడ్ ఏచూరి కీలక పాత్ర పోషించి ఈ దేశానికి లౌకిక ప్రజాస్వామ్యం యొక్క ప్రాధాన్యత ఏమిటో చట్టసభల ద్వారా తన వానిని వినిపించిన గొప్ప మేధావి దార్శినికుడు ఏచూరి అని అన్నారు. మార్క్సిస్టు మేధావిగా సిపిఎం మాత్రమే కాకుండా ఇతర రాజకీయ పార్టీలలో కూడా అలాంటి గౌరవాన్ని కామ్రేడ్ పొందాడని అన్నారు. దేశం ఒక మార్క్సిస్టు మేధావిని పోరాట యోధున్ని కోల్పోయిందని ఆమె దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కామ్రేడ్ ఏచూరి పైనుంచి నా బాటలో సమ సమాజ స్థాపనకై తుది శ్వాస వరకు ఎర్రజెండా నీడలో కష్టనష్టాలను ఎదుర్కొని పయనించడమే కామ్రేడ్ ఏచూరి కి ఇచ్చే ఘనమైన నివాళి అని ఆయన ఆశయ బాటలో కొనసాగాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ,కార్యదర్శి వర్గ సభ్యులు ఏజే రమేష్ ,ఎం జ్యోతి, లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు సీనియర్ నాయకుడు యమ్ యన్ రెడ్డి, అన్నవరపు సత్యనారాయణ, రేపాకుల శ్రీనివాస్, భూక్యా రమేష్, నాయకులు కే సమ్మయ్య ,కాళంగి హరికృష్ణ, బి వీరభద్రం, డి వీరన్న, సందకూరి లక్ష్మి ,జునుమాల నగేష్, జి రాజారావు, ఎమ్మెస్ ప్రకాష్ ,కే హెచ్ ప్రసాద్, అమరసింగ్ , అన్నవరపు ఇందిరా, యన్ యస్ రాజు ,ప్రమోద్, రమేష్ బాబు, బాలకృష్ణ, ఉగ్గం కోటేశ్వరరావు, పద్మ, రమ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల బదిలీలు సహజం

### బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించిన పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మందుల శ్రీరాములు

మానుకోట జిల్లా **(గౌతమ్ న్యూస్):** మానుకోట జిల్లా పర్వతగిరి ఉమ్మడి గ్రామం ఎంపీపీస్ సోమ్లాతండా పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు వనపర్తి కల్పన ఆధ్వర్యంలో ఈ పర్వతగిరి పాఠశాల నుండి పదోన్నతి మరియు బదిలీ అయిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు వీడ్కోలు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల కాంప్లెక్స్ హెచ్.ఎం మందుల శ్రీరాములు మాట్లాడుతూ వృత్తి రీత్యా బదిలీ సహజము అయిన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాల గురించి మాట్లాడుతూ విద్యార్థులను మంచి మార్గం మరియు పాఠశాల శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించారని వారిని అభినందించారు మరియు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి లింగమూర్తి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ డి.ఎస్ నారాయణ సింగ్ మాట్లాడుతూ మా ట్రస్టు ద్వారా విద్యార్థిని



విద్యార్థులకు అన్ని విధాల సహాయ సహకారం అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బదిలీ అయిన, పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు పిల్లలకు భోజనం ప్లేట్లు గుర్తుగా అందజేయడం జరిగింది. బదిలీ అయిన ఉపాధ్యాయులు గడ్డం హిమాచల్ శ్రీరామ్, పదోన్నతి పొందిన గారే ప్రకాష్ మరియు పణికెల వరలక్ష్మి ని ఉపాధ్యాయ బృందంమరియు పిల్లలు మెమొంటో, శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ బానోత్ కోమటి, అంగన్వాడీ టీచర్ భూక్యా పద్మ, భూక్యా శైలజ, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# నూతన పార్లమెంటులో టీడీపీ పార్లమెంటరీ పార్టీకి నూతన కార్యాలయం



ఢిల్లీ (గౌతమ్ న్యూస్): ఎన్డీయే ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉన్న తెలుగు దేశం పార్టీకి నూతన పార్లమెంటులో నూతన కార్యాలయం కేటాయించారు. ప్రస్తుత లోక్‌సభలోని వివిధ పార్టీలకు పార్లమెంటరీ పార్టీ కార్యాలయాల కేటాయింపులో భాగంగా టీడీపీకి కేటాయింపు జరిగింది. ఈ మేరకు లోక్‌సభ సెక్రటేరియట్ ఉత్తర్వులు జారీ చేసింది. నూతన పార్లమెంటు మొదటి అంతస్తులో తెలుగుదేశం పార్టీకి కార్యాలయం ఇచ్చినట్టు తెలిపింది. మొదటి అంతస్తులోని ఎఫ్09 నుంచి ఇకపై టీడీపీ పార్లమెంటరీ పార్టీ కార్యకలాపాలు కొనసాగనున్నాయి. నూతన పార్లమెంటు మొదటి అంతస్తులో ప్రధాని, కేంద్ర మంత్రుల కార్యాలయాలు ఉన్నాయి. గతంలో పాత పార్లమెంటులో (సంవిధాన్ సదన్) టీడీపీపీ కార్యాలయం ఉండేది. కాగా పాత పార్లమెంటు ప్రాంగణంలో ఇప్పటికీ కొనసాగుతున్న కార్యాలయాలలోనే ఇక ముందు కూడా కొనసాగేందుకు అనేక పార్టీల మొగ్గు చూపాయి. దీంతో ఆయా పార్లమెంటరీ పార్టీల విజ్ఞప్తి మేరకు బీజేపీ, కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ, జనతాదళ్ యునైటెడ్ సహా పది పార్టీలకు ఆ కార్యాలయాలనే లోక్ సభ సెక్రటేరియట్ కేటాయించింది.

# బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ను సన్మానించిన మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ



హైదరాబాద్(గౌతమ్ న్యూస్): హైదరాబాద్ మాసాబ్ ట్యాంక్ లోని సంక్షేమ భవన్ లో నూతనంగా బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చెర్మన్ గా నియమించబడిన నూతి శ్రీకాంత్ గౌడ్ ని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కలిసి శాలువలు, పూల మాలలు, పుష్ప గుచ్ఛములతో ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అమరవేణి నర్సాగౌడ్, జాతీయ అధికార ప్రతినిధి హైకోర్టు న్యాయవాది బాలసాని సురేష్ గౌడ్, కామారెడ్డి, ఖమ్మం జిల్లాల అధ్యక్షులు కొండగొని రవీందర్ గౌడ్, బండి నాగేశ్వర్ రావు గౌడ్, నిర్మల్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు అనుముల భాస్కర్ లు పాల్గొన్నారు. అనంతరం అమరవేణి నర్సాగౌడ్ మాట్లాడుతూ చిన్న వయసులోనే గత 10 సంవత్సరాలనుండి కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ రాష్ట్ర చైర్మన్ గా ఉండి బీసీల ఐక్యత కోసం కృషిచేసి కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ ను రాష్ట్ర వ్యాప్తంగా బలమైన నిర్మాణం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి రావడం కోసం పార్టీని బలమైన నిర్మాణం చేసిన నాయకులు నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. శ్రీకాంత్ గౌడ్ ఉద్యమ స్ఫూర్తిని చూసి రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారు బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమిచడం జరిగింది అన్నారు. నూతి శ్రీకాంత్ గౌడ్ ని చైర్మన్ గా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కీ గౌడ కులస్తుల తరుపున కృతజ్ఞతలు తెలుపుతూ చిన్న వయసులోనే బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించబడిన శ్రీకాంత్ గౌడ్ కి అభినందనాలు తెలుపుతూ మును ముందు మరిన్ని పదవులు పొంది ఉన్నత స్థాయిలో ఉండాలని కోరారు.

# ఘనంగా మహా అన్నదాన కార్యక్రమం

## దాతలుగా పోశాల మమత రవీందర్



నర్సంపేట,(గౌతమ్ న్యూస్): నర్సంపేట పట్టణంలోని సరోజినీ దేవి రోడ్డు యందు వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నవయువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. మహా అన్నదాన దాతలుగా పోశాల మమత రవీందర్, విగ్రహ దాతలుగా ముదురుకోల సుప్రియ రాకేష్, ముదురుకోల రమాదేవి గణేష్ నిహారిక ఉపేంద్ర కుటుంబ సభ్యులు, లడ్డు దాతగా భూక్యా రాకేష్ పాల్గొన్నారు. వేద పండితులు నిఖిల్ శర్మ చే పూజా కార్యక్రమాలను జరిపించగా దంపతులు పోశాల మమత రవీందర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నవ యువ యూత్ క్లబ్ సభ్యుడు పోశాల సాయి గణేష్ మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల నుంచి గణేష్ ఉత్సవములను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. విగ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అందరికీ అష్టైశ్వర్యాలను ప్రసాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నవయువ యూత్ క్లబ్ సభ్యులు పోశాల మహేష్, నిఖిల్, దూదిపల రాజు, పోశాల రమణ, రాహుల్, ఎం. కృష్ణ పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఏచూరి మరణం వామపక్ష ఉద్యమాలకు తీరని లోటు

## ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



నర్సంపేట (గౌతమ్ న్యూస్): సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి ఆకస్మిక మరణం వామపక్ష సామాజిక ఉద్యమాలకు తీరని లోటని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. స్థానిక నర్సంపేట పార్టీ కార్యాలయంలో అనారోగ్యంతో అశువులు బాసిన సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ సీతారాం ఏచూరి మరణం దేశంలో వామపక్ష సామాజిక ప్రజా ఉద్యమాలకు కమ్యూనిస్టు పార్టీల ఐక్యతకు తీరని లోటని రాష్ట్రంలో వామపక్ష సామాజిక ఐక్యతను కోరుతూ ఏర్పడిన బహుజన లెఫ్ట్ ఫ్రంట్ బిఎల్ఎఫ్ ఆవిర్భావానికి ఎంతో ప్రాముఖ్యతనిస్తూ మాట్లాడారని పార్లమెంటరీ రంగంలో సైతం బహుముఖ ప్రజ్ఞాశాలిగా అనేక సూచనలిస్తూ ఉత్తమ పార్లమెంటెరిన్ గా గుర్తించబడ్డారని అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహిస్తూ దేశంలో కమ్యూనిస్టులు ఐక్యతకు ప్రయత్నం చేశారని ప్రపంచ దేశాలలో కమ్యూనిస్టు మేధావిగా గుర్తింపు పొందారని అలాంటి గొప్ప కమ్యూనిస్టు నాయకుడిని కోల్పోవడం దేశ ప్రజలకు తీరనిలోటని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు

# అలా నిరూపిస్తే రాజీనామా చేస్తా: జమ్ము ఎల్జీ



శ్రీనగర్: జమ్ము కశ్మీర్‌లో గత ఐదేళ్లలో అభివృద్ధి జరగలేదని నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానంటున్నారు లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా. లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కశ్మీర్ పర్యటనలో తనను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై మనోజ్ ఇలా స్పందించారు. 'జమ్ము కశ్మీర్‌లో ప్రజల వద్ద రాహుల్ గాంధీ అభిప్రాయాలను సేకరించాలి. అప్పుడే రాహుల్‌కు మరింత అవగాహన వస్తుంది. కావాలంటే రహస్య బాలెట్ విధానంలో ప్రజాభిప్రాయాన్ని చేపట్టండి. ఇక్కడి 75 శాతం మంది ప్రజలు అభివృద్ధి జరగలేదని చెబితే నా పదవికి రాజీనామా చేస్తా' అని అన్నారు. అలాగే.. జమ్ము కశ్మీర్‌లో ఎవరి ప్రభుత్వం కొలువుదీరినా వారికి నా సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. కేంద్రపాలిత ప్రాంతాలకు ఉండే లెఫ్టినెంట్ గవర్నర్‌కు కొన్ని ప్రత్యేకమైన అధికారాలు ఉంటాయని పేర్కొన్నారు. ఇటీవల రాహుల్ గాంధీ జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఎల్జీపై కీలక వ్యాఖ్యలు చేశారు. " జమ్ము కశ్మీర్‌లో ఒక రాజు ఉన్నారు. ఆయనే లెఫ్టినెంట్ గవర్నర్. ఆయన జమ్ము కశ్మీర్ ప్రజల సంపదను బయటి వ్యక్తులకు తరలిస్తున్నారు' అని అన్నారు. ఇక.. జమ్ము కశ్మీర్‌లో సెప్టెంబర్18, సెప్టెంబర్ 25, అక్టోబర్ 1 తేదీల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనుండగా, అక్టోబర్ 4న ఫలితాలు వెలువడనున్నాయి. జమ్ము కశ్మీర్‌లో 90 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి.

# నల్లమలలో పక్షుల కిలకిల

## నంద్యాల జిల్లాలో 230 రకాల పక్షులు
## యూరప్, అమెరికా, మధ్య ఆసియా నుంచి నల్లమలకు
## అన్ని రకాల వాతావరణ పరిస్థితులు ఉండటమే కారణం
## ఆహారం, ఆవాసం తేలికగా లభిస్తుండటంతో భారీగా వలసలు



నల్లమల అంటేనే ఎన్నో వింతలు, విశేషాలకు పుట్టినిల్లు. జాతీయ జంతువైన పెద్దపులి నుంచి అరుదైన వన్యప్రాణులు, ఆయుర్వేద ఔషధ గుణాలు కలిగిన మొక్కలు, ఆధ్యాత్మిక కేంద్రాలైన ప్రముఖ పుణ్యక్షేత్రాలు, అద్భుత జలపాతాలు, పచ్చటి పర్వత సానువులు, దట్టమైన అడవుల అందాలు...ఇలా నల్లమల ఎన్నో అద్భుతాలకు ఆలవాలం. జీవ వైవిధ్యానికి పెట్టింది పేరైన నల్లమల తాజాగా దేశ, విదేశీ పక్షులకు స్థావరంగా మారింది. వేల కిలోమీటర్లు దాటుకుంటూ వలస పక్షులు నల్లమలకు చేరుకుని ఆవాసాలు ఏర్పరచుకుంటున్నాయి. నల్లమలలో పచ్చని చెట్లు, గలగల పారే సెలయేటి సవ్వడులు వలస పక్షులను మరింత ఆకర్షిస్తున్నాయని పరిశోధకులు చెబుతున్నారు. – మహానంది

**బార్ హెడెడ్ గూస్**

ప్రపంచంలోనే అత్యంత ఎత్తుకు ఎగిరే పక్షి బార్ హెడెడ్ గూస్ అని చెబుతారు. ఇవి సంతానోత్పత్తి కోసం మ్యధ్య ఆసియాలోని పర్వత ప్రాంతాల నుంచి దక్షిణాసియాలోని ద్వీపకల్ప ప్రాంతానికి వస్తాయి. ఈ పక్షులు ఒకేసారి మూడు నుంచి పది గుడ్లు పెడతాయి. ఇవి అత్యంత ఎత్తయిన హిమాలయాల మీదుగా ఎగురుకుంటూ వలస వస్తాయి.

**ఎల్లో థ్రోటెడ్ బుల్‌బుల్**

ఎంతో అందంగా కనిపించే అరుదైన పక్షిజాతుల్లో ఎల్లో థ్రోటెడ్ బుల్‌బుల్ ఒకటి. అంతరించిపోతున్న పక్షి జాతుల్లో ఇది ఒకటని ఆర్నిథాలజిస్టులు చెబుతున్నారు. ఇవి తాము సంచరించే ప్రాంతాలను చిన్న చిన్న సర్కిల్స్‌గా ఏర్పాటు చేసుకుంటాయి. కీటకాలను తింటాయి. భారత ద్వీపకల్పానికి చెందిన పక్షిజాతుల్లో ఇది ఒకటి. నిటారుగా ఉండే కొండ ప్రాంతాల్లో ఇవి నివసిస్తాయి.

**పక్షులనే ఆహారం తీసుకునే "హారియర్స్":**

విదేశీ పక్షిజాతుల్లో రకరకాల పక్షులు ఉంటాయి. వాటిలో పక్షులనే ఆహారంగా తీసుకునే హ్యారియర్స్ జాతి ఒకటి. ఇది ఆక్సిపిట్రిడి అనే వేటాడే పక్షి కుటుంబానికి చెందిన సర్కస్ జాతి. ఇవి మైదాన ప్రాంతాల్లో తిరుగుతూ పక్షులు, చిన్నచిన్న క్షీరదాలను ఆహారంగా తీసుకుంటాయి. యూరప్, పశ్చిమాసియా నుంచి నల్లమలకు వలస వస్తాయి.

**గ్రేటర్ ఫ్లెమింగోలు**

ఫ్లెమింగో కుటుంబానికి చెందిన అతి పెద్ద జాతి గ్రేటర్ ఫ్లెమింగో. ఇవి ఉత్తర తీర ప్రాంతాలు, దక్షిణ ఐరోపా, హిమాలయ ప్రాంతాల్లో ఉంటాయి. తల, మెడ, రంగుల ఆధారంగా గ్రేటర్ ఫ్లెమింగో, అమెరికన్ ఫ్లెమింగోలుగా వర్గీకరిస్తారు. వీటి ఈకలు గులాబీ రంగులో ఉంటాయి.

**ఇండియన్ పిట్ట**

చిన్న మొండితోకను కలిగి ఎంతో అందంగా కనిపించే పక్షి ఇండియన్ పిట్ట. ఇది దట్టమైన అడవుల్లోని నేలలపై, పొదల్లో ఉంటుంది. ఆకులు, చెత్తలో ఉండే క్రిమికీటకాలను ఆహారంగా తీసుకుంటుంది. గతంలో ఓ ఆంగ్లేయుడు ఈ పిట్ట(పక్షి)ని చూసి దీని పేరేంటి అని అడిగితే మన భారతీయులు ఇండియన్ పిట్ట అన్నారని, అందుకే ఇండియన్ పిట్టగా పేరు పడిపోయిందని పలువురు శాస్త్రవేత్తల అభిప్రాయం.



**ఊలి నెక్డ్ స్టార్క్(ఉన్ని మెడ కొంగ)**

కొంగల్లో ఊలి నెక్డ్ స్టార్క్ ఒకటి. దీని మెడ వద్ద ఉన్నిలాగా ఉండటంతో దీన్ని ఉన్ని మెడ కొంగ అని పిలుస్తారు. వీటిలో ఆసియా, ఆఫ్రికన్ జాతులు అని రెండు రకాలు ఉంటాయి. నల్లమల ప్రాంతంలో ఆసియా జాతికి చెందినవి ఎక్కువగా సంచరిస్తున్నట్లు పరిశోధనల్లో తేలింది.

**నంద్యాల జిల్లాలో అరుదైన పక్షులు**

పెద్దపులి, చిరుతపులులతో పాటు ఎన్నో అరుదైన వన్యప్రాణులు, వింతలు, విశేషాలకు నల్లమల నిలయం. నంద్యాల జిల్లాలోని నల్లమల, అహోబిలం ప్రాంతాల్లోని అడవుల్లో అరుదైన దేశీయ, విదేశీ వలస పక్షులు ఉన్నాయి. మేము చేసిన పరిశోధనల్లో 230 రకాల పక్షులను గుర్తించాము. ఒకే జిల్లాలో ఇన్ని రకాల పక్షులు ఉండటం ఎంతో విశేషమనే చెప్పాలి. – తరుణ్‌కుమార్ సింగ్, జూనియర్ సైంటిస్ట్, హైదరాబాద్ టైగర్ కన్జర్వేషన్ సొసైటీ

**వలసపక్షులకు కేంద్రం**

నల్లమలలో పెద్దపులులే కాదు. అరుదైన వన్యప్రాణులు, క్రిమికీటకాలు ఎన్నో ఉన్నాయి. పక్షుల్లో అనేక రకాల జాతులకు నంద్యాల జిల్లా పరిధిలోని నేలలు ఎంతో అనువైనవి. కొన్ని రకాల పక్షులు చిత్తడి నేలలంటే ఇష్టపడతాయి. ఎక్కడ తడినేలలు కనిపిస్తే అక్కడికి అన్నీ చేరి ఆహారాన్వేషణ చేస్తూ రైతులకు తెలియకుండా రైతు నేస్తాలుగా మారిపోతున్నాయి. – దూపాడు శ్రీధర్, హైదరాబాద్ టైగర్ కన్జర్వేషన్ సొసైటీ

**నంద్యాల జిల్లాలో 230 రకాల పక్షులు**

నంద్యాల జిల్లాలో 230 రకాల పక్షిజాతులు ఉన్నట్లు పరిశోధకులు చెబుతున్నారు. మనం నిత్యం చూసే చిలుకలు, కింగ్ ఫిషర్, కొంగలు, బాతులు, వడ్రంగిపిట్టలు, పిచ్చుకలు, పావురాలతో పాటు దేశ, విదేశాల నుంచి వచ్చే వలస పక్షులు సైతం ఈ ప్రాంత వాతావరణాన్ని ఇష్టపడుతున్నాయి. గడ్డిభూములు, కొండలు, చిత్తడి నేలలు ఇలా అన్ని రకాల నేలలు ఉండటంతో వివిధ రకాల పక్షులకు ఆహారం కూడా తేలికగా లభిస్తోంది. మనం నిత్యం చూసే పక్షి జాతులతో పాటు బార్ హెడెడ్ గూస్, హ్యారియర్స్, టరన్స్, ఎల్లో థ్రోటెడ్ బుల్‌బుల్, ఇండియన్ పిట్ట, స్వాంపెన్, గ్రేటర్ ఫ్లెమింగోస్, డార్టర్ కార్మోరెంట్, స్పాట్ బిల్డ్ పెలికాన్, పాండ్ హెరాన్, రెడ్ నాప్డ్ హైబిస్, పర్పుల్ సన్ బర్డ్స్, వెయిట్ థ్రోటెడ్ కింగ్ ఫిషర్, మార్స్ హారియర్, శాండ్ పైపర్, స్పాటెడ్ ఓలెట్, కాంబ్ డక్, బ్లూ టెయిల్డ్ బీ ఈటర్ లాంటి వాటితో పాటు రాత్రుళ్లు మాత్రమే కనిపించే నైట్‌జార్స్ వంటి అనేక రకాల పక్షులు నల్లమల పరిసర ప్రాంతాల్లో ఉన్నాయి.

# రెండు ప్రపంచాలు



నయా ఉదారవాద ఆర్థిక సంస్కరణలు భూగోళాన్ని రెండు ప్రపంచాలుగా విడగొట్టిన తీరును, ధనిక–పేదల మధ్య అంతరాలను పెంచిన వైనాన్ని ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఓ) తాజాగా విడుదల చేసిన 'ప్రపంచ వాణిజ్య నివేదిక–2024' అద్దం పట్టింది. డబ్ల్యుటిఓ ఆవిర్భవించిన తరువాత గత 30 ఏళ్ల కాలంలో (1995–2023) సాధించిన అభివృద్ధిని వివరించడం ఈ నివేదిక లక్ష్యం! దానికనుగుణంగానే నివేదిక నిండా గణాంకాలను ఏకరవు పెట్టారు. అభివృద్ధి చెందుతున్న, పేద దేశాల మీద నయానా–భయానా రుద్దిన సరళీకరణ ఆర్థిక విధానాలు సత్ఫలితాలను ఇచ్చాయని చెప్పే ప్రయత్నం చేశారు. అయితే, నిజాన్ని దాచిపెట్టలేకపోయారు. పెట్టుబడిదారీ విధానం అమలులో అనివార్యంగా మారే సంక్షోభాలు, అవి సృష్టించే సంక్లిష్ట పరిస్థితులను ప్రస్తావించక తప్పని స్థితి! దేశాల మధ్య అంతరాలనే కాదు, ఆ దేశాల్లోని ప్రజల మధ్య పెరుగుతున్న ఆర్థిక అసమానతల్ని పేర్కొనక తప్పలేదు! 'ద్రవ్యోల్బణాన్ని సవరించిన తరువాత ప్రపంచ తలసరి ఆదాయం ఈ 30 ఏళ్ల కాలంలో 65 శాతం పెరిగింది. తక్కువ, మధ్య ఆదాయ ఆర్థిక వ్యవస్థల ఆదాయం రెండు నుండి మూడు రెట్లు పెరిగింది. ఇది వివిధ దేశాల్లో పేదరికాన్ని తగ్గించింది. విద్యను, ఆరోగ్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది' అని ప్రారంభంలో నివేదిక పేర్కొంది. ఇటువంటి మాటల గారడితో నింపివేసినప్పటికీ, 'అనేక దేశాల్లో ఆదాయ పంపిణీలో తీవ్ర అసమానతలు ఉన్నాయి.' ప్రపంచ వ్యాప్తంగా 71.2 కోట్ల ప్రజానీకం ఇంకా తీవ్ర దారిద్ర్యంలో మగ్గుతున్నారు', 'కోవిడ్ సమయంలో కొందరి ఆదాయం అనూహ్యంగా పెరిగింది' అన్న వ్యాఖ్యలు అసలు వాస్తవాన్ని బట్టబయలు చేస్తున్నాయి. ఉదారవాద ఆర్థిక విధానాల అమలుతో తక్కువ, మధ్య ఆదాయ దేశాల తలసరి ఆదాయం గణనీయంగా పెరగిందని చెప్పిన డబ్ల్యుటిఓ 2009వ సంవత్సరం తరువాత జిడిపి తగ్గుదల, నిరుద్యోగం, పేదరికం పెరగడం వంటి ప్రతికూల ఫలితాలకు మాత్రం తొలుత ఆర్థిక సంక్షోభాన్ని, ఆ తరువాత కరోనాను కారణంగా చూపింది. 'స్వేచ్ఛా వాణిజ్యం ప్రపంచ వ్యాప్తంగా సమ్మిళిత ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించింది. పేదరికాన్ని నివారించడంలో కీలక పాత్ర పోషించింది. అయినా, అనేకమంది వ్యక్తులు, ప్రాంతాలు, వ్యవస్థలు ఈ విధానం నుండి ప్రయోజనం పొందలేకపోతున్నారు' అని పేర్కొంది. అంతేకాదు, ప్రపంచ జనాభాలో 13 శాతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆఫ్రికా, లాటిన్ అమెరికా, మధ్య ప్రాచ్య దేశాలను లీస్ట్ డెవలప్డ్ కంట్రీస్ (ఎల్.డి.సి)లుగా పేర్కొనడంతో పాటు ఈ దేశాల్లో అంతరాలు తగ్గడానికి బదులుగా మరింతగా పెరుగుతున్నాయని, పేదలు మరింత పేదలుగా మారుతున్నారని, కొనుగోలు శక్తి గణనీయంగా తగ్గుతోందని పేర్కొంది. కొన్ని ఆసియా దేశాల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొందని తెలిపింది. ఉన్న మాట అంటే ఉలుకెక్కువ అన్నట్టు ఈ విషయాలనే చెబుతూ, ప్రజల కష్టాలకు, కడగళ్లకు కారణం వివరిస్తూ, పరిష్కార మార్గాన్ని చూపుతున్న వారిని తప్పుడు ప్రచారం చేస్తున్నవారిగా చిత్రీకరించడానికి డబ్ల్యుటిఓ ప్రయత్నించింది. 'ఈ విధానాలు పేద దేశాలకు, పేద ప్రజలకు వ్యతిరేకం. ఇవి కొన్ని దేశాల, కొందరు వ్యక్తుల లాభాలను మాత్రమే పెంచుతాయి. కోవిడ్ సమయంలో అనుభవించిన కష్టాలకూ ఇవే కారణం' అని ప్రపంచీకరణను వ్యతిరేకించే కొందరు 'అదే పనిగా ప్రచారం చేస్తున్నారు' అని నివేదికలో డబ్ల్యు.టి.ఓ పేర్కొంది. పెరుగుతన్న అసమానతల కారణంగా ప్రపంచ వ్యాప్తంగా వ్యక్తమవుతున్న వ్యతిరేకతను అధిగమించడానికి ఇప్పటిదాకా వ్యతిరేకించిన సంక్షేమ పథకాలనే డబ్ల్యు.టి.ఓ ఏకరువు పెట్టింది. కార్మికులకు రాయితీలు ఇవ్వడం, ఉచిత విద్య, వైద్యం, తక్కువ ధరలకు నిత్యావసర వస్తువులు అందచేయడం, నిరుద్యోగులకు భృతి చెల్లించడం, వారి నైపుణ్యాలను అభివృద్ధి చేయడం వంటివి ఈ జాబితాలో ఉన్నాయి. ఈ చర్యల ద్వారా ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందని చెప్పిన ప్రపంచ వాణిజ్య సంస్థ దానిని సద్వినియోగం చేసుకునేందుకు ప్రపంచ దేశాలు మరింతగా మార్కెట్ గేట్లను తెరవాలని, వాణిజ్యంలో రక్షణాత్మక విధానాలను ఏమాత్రం అనుసరించకూడదని, ఎగుమతులు, దిగుమతుల అంశాలను మార్కెట్‌కు వదిలి వేయాలని సూచించింది. ఈ సూచనలు ఎవరికి మేలు చేస్తాయో, డబ్ల్యు.టి.ఓ వంటి సంస్థలు ఎవరివైపు మాట్లాడుతున్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు కదా!

# కమిషన్లతో పనయ్యేనా..



'మా ఇంటికొస్తే ఏం తెస్తరు..? మీ ఇంటికొస్తే ఏమిస్తరు..?' అన్నట్టుంది కేంద్ర ప్రభుత్వ తీరు. రాష్ట్రంలో పర్యటించిన పదహారో ఆర్థిక సంఘం అదే కోవలో వ్యవహరించింది. అప్పుల భారాన్ని మోయలేక పోతున్నాం.. వడ్డీలు కట్టలేక సచ్చిపోతున్నాం.. ఆదుకోండి మహాప్రభో అని రాష్ట్ర ప్రభుత్వం వేడుకుంటే.. తాగ్ అలా కుదరదంటే కుదరదు, కచ్చితంగా నియమ నిబంధనల ప్రకారమే ముందు కెళతాం, తలసరి ఆదాయం, జనాభా ప్రాతిపదికన్నే నిధుల కేటాయింపులపై కేంద్రానికి సిఫారసులు చేస్తామంటూ బల్లగుద్ది మరీ చెప్పారు ఆర్థిక సంఘం చైర్మెన్ డాక్టర్ అరవింద్ పనగారియా. అంతకు మించి ఆయన ఏం చెప్పగలరులే పాపం విధానపరమైన నిర్ణయాలన్నీ కేంద్ర ప్రభుత్వం తీసుకుని, ఆ తర్వాత ఏదో నామ్కే వాస్తేగా కమిషన్లను పర్యటనల కోసం పురమాయిస్తున్న తరుణంలో పనగారియా స్థానంలో ఎవరున్నా చేసేదేమీ లేదు. రెండు రోజులపాటు హైదరాబాద్లో భేటీల మీద భేటీలు నిర్వహించిన పనగారియా బృందం సెస్సు, సర్ఛార్జీలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన అనేకాంశాలపై చేతులెత్తేసింది. వాస్తవానికి పన్నులకు కాల పరమితి అనేదేమీ ఉండదు. ఆ రూపంలో సమకూరిన సొమ్మును ప్రభు త్వాలు తమ అవసరాలకు అనుగుణంగా వాడుకోవచ్చు. కానీ సెస్, సర్ఛార్జీల ఉద్దేశం అది కాదు. నిర్ణీత కాల వ్యవధిలో, నిర్దిష్టమైన అంశం కోసం వాటిని విధించి, ఆ తర్వాత ఎత్తేయాలి. ప్రకృతి విపత్తులు, కరువు కాటకాలు సంభవించినప్పుడు ఆయా ప్రత్యేక సందర్భాల కోసం వాటిని వసూలు చేసి, విధిగా వాటి కోసమే వాడాలి. కానీ మన మోడీ సర్కారుకు మాత్రం సెస్సు, సర్ఛార్జీలు వాడేందుకు ఎలాంటి సందర్భం అక్కర్లేదు, నిర్దిష్ట కాల పరిమితి కూడా అవసరం లేకపోవటాన్నిబట్టి అది ప్రజలను ఏ విధంగా పీడిస్తోందో, రాష్ట్రాలకు వాటాలివ్వకుండా ఎలా తిప్పలు పెడుతుందో అర్థం చేసుకోవచ్చు. 2014 నుంచి ఇప్పటి దాకా సెస్సు, సర్ఛార్జీల రూపంలో రూ.20 లక్షల కోట్లను కేంద్రం వసూలు చేసినట్టు ప్రాథమిక అంచనా. ఈ మొత్తాన్ని గుండుగుత్తగా కేంద్రం వాడుకోవటం, రాష్ట్రాలకు ఒక్కపైసా విదల్చక పోవటం దాని ఆర్థిక నియంతృత్వానికి నిదర్శనం. మరోవైపు గత మూడు నాలుగు దశాబ్దాలుగా కుటుంబ నియంత్రణ పద్ధతు లను బుద్ధిగా పాటిస్తున్న దక్షిణాది రాష్ట్రాలకు నిధులు, కేంద్ర పన్నుల్లో వాటాలు, ఆర్థిక సాయాలు, గ్రాంట్లలో కోతలు పెట్టటం మోడీ సర్కారుకే చెల్లింది. అదేమంటే 'జనాభా ప్రాతిపదికన నిధులిస్తున్నాం' అని కేంద్రం బుకాయించటం దక్షిణాదిలోని ఇతర రాష్ట్రాలతో పాటు తెలంగాణకు నిజంగా ఆశనిపాతమే. 'జనాభా తక్కువున్న దక్షిణాది రాష్ట్రాలకు తక్కువ నిధులు, ఎక్కువున్న ఉత్తర ప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, మహా రాష్ట్ర లాంటి రాష్ట్రాలకు ఎక్కువ నిధులు' అని చెప్పటం ఏ న్యాయ సూత్రమో కేంద్ర ప్రభుత్వ పెద్దలే చెప్పాలి. అంటే కు.ని.ఆపరేషన్లను విజయవంతంగా చేసి, కేంద్రం చెప్పినట్టు జనాభాను నియంత్రిం చటం దక్షిణాది రాష్ట్రాలకు వరమా?శాపమా? అర్థంగాని పరిస్థితి. ఈ రకంగా చూస్తే ఉత్తరాది రాష్ట్రా లకు ఏటేటా నిధులు పెరుగుతూ పోతుంటే, దక్షిణాదికి నానాటికీ తగ్గిపోవటం విస్తుగొలిపే అంశం. వీటితో సంబంధం లేకుండా ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రానికి ఇవ్వాల్సిన నిధులను ఎగ్గొట్టటం కేంద్రా నికి పరిపాటిగా మారింది. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం తెలంగాణకు పీఎంఏవై కింద రూ.1,200 కోట్లు, అదనపు లెవీ బియ్యాన్ని సేకరించినందుకు రూ.1,500 కోట్లు, జాతీయ ఆరోగ్యమిషన్ కింద రూ.323 కోట్లు, ఇవిగాక మిగతా రకరకాల అంశాల కింద మరో రూ.2,200 కోట్లు రావాలని రేవంత్ సర్కార్ చెబుతోంది. వీటిపై మోడీ ప్రభుత్వం నోరు మెదపకపోవటం తెలంగాణ పట్ల దానికున్న చిత్తశుద్ధికి నిదర్శనం. ఇలాంటి అంశాలన్నింటిపై ముఖ్యమంత్రి రేవంత్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మొరపెట్టుకున్నా ఆర్థిక సంఘం మనసు కరగలేదు. వీటికి సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులు అంకెలు, సంఖ్యలు, గణాంకాలతో సహా పవర్ పాయింట్ ప్రజం టేషన్ ఇచ్చినా.. 'మా దగ్గర ఎలాంటి పవర్స్' లేవంటూ పనగారియా పరోక్షంగా చెప్పేశారు. తద్వారా కేంద్రం తనంతట తానుగా ఇస్తే తప్ప ఎలాంటి ఆర్థిక సాయాలు, వెసులుబాట్లు ఉండబోవు, ఆ రకంగా తాము సిఫారసులు చేయలేమంటూ తేల్చేశారు. అందుకే కమిషన్లతో పని కానప్పుడు తెలంగాణతోపాటు ఇతర రాష్ట్రాలు కేంద్రంపై కార్యాచరణ ప్రకటించటమే అత్యుత్తమ మార్గం. వామపక్షాల ఏలుబడిలో ఉన్న కేరళ ఇప్పుడు చేస్తున్నదదే.

## ప్రకాశం బ్యారేజీని సందర్శించిన కేంద్ర బృందం..

### ధవళేశ్వరం వద్ద హై అలర్ట్



**అమరావతి,:** విజయవాడలోని ప్రకాశం బ్యారేజీని కేంద్ర బృందం తాజాగా సందర్శించింది. భారీ వర్షాలు, వరదల కారణంగా తెలుగు రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలు ముంపునకు గురైన విషయం తెలిసిందే. దీంతో భారీగా పంట, ఆస్తి నష్టం సంభవించింది.దీంతో ఇరు రాష్ట్ర ప్రభుత్వాల విజ్ఞప్తి మేరకు ఇటీవల కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఏపీ,తెలంగాణలలో ఏరియల్ సర్వే నిర్వహించారు.అనంతరం గురువారం కేంద్ర బృందం బ్యారేజీని పరిశీలించింది. బ్యారేజీ నీటి ప్రవాహం,ఎంత నష్టం సంభవించింది అనే విషయాలను జలవనరుల శాఖ అధికారులు కేంద్ర బృందానికి వివరించారు. ఈఎన్సీ వెంకటేశ్వర్లు ఇందుకు సంబంధించిన వివరాలను బృందానికి అందజేశారు.కాగా, ఈ నెల 1న రికార్డ్ స్థాయిలో 11.43 లక్షల క్యూసెక్కుల వరద వచ్చిందని పేర్కొన్నారు. ఇక కృష్ణానది పరీవాహక ప్రాంతంలో పరిస్థితి,ముంపునకు సంబంధించిన వివరాలను ఈ బృందం దృష్టికి తీసుకువెళ్లారు. ఇదిలాఉండగా, ధవళేశ్వరం వద్ద ప్రస్తుతం రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. దీంతో సముద్రంలోకి 15.24 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. కోనసీమలో లంక గ్రామాలు ఇంకా ముంపులోనే ఉన్నాయని సమాచారం.

## ప్రధాని మోడీని ఇంటికి పిలిచి విమర్శల పాలవుతున్న సుప్రీం ఛీఫ్ జస్టిస్..!



న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్రమోడీ తాజాగా భారత ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ ఇంటికి వెళ్లడం విమర్శలకు కారణమవుతోంది. ప్రధాని మోడీని తన ఇంట్లో గణేశ్ పూజకు ఆహ్వానించిన సీజేఐ చంద్రచూడ్ పైనా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇదే అంశంపై ప్రముఖ లాయర్ ప్రశాంత్ భూషణ్ తో పాటు పలువురు రాజకీయ నేతలు సైతం విమర్శలు గుప్పిస్తున్నారు. అయితే దీనిపై మోడీ కానీ, సీజేఐ కానీ ఇంతవరకూ స్పందించలేదు. సీజేఐ ఇంట్లో గణేష్ పూజకు ప్రధాని మోడీ వెళ్లిన వ్యవహారంపై లాయర్ ప్రశాంత్ భూషణ్ ఎక్స్ లో పోస్టు పెట్టారు. ఇందులో ఆయన "మోదీని తన నివాసంలో వ్యక్తిగతంగా కలుసుకునేందుకు సీజేఐ చంద్రచూడ్ అనుమతించడం దిగ్భ్రాంతికరం. కార్యనిర్వాహక వ్యవస్థ నుండి పౌరుల ప్రాథమిక హక్కును రక్షించే బాధ్యత మరియు ప్రభుత్వం రాజ్యాంగ పరిధిలో పని చేస్తుందని నిర్ధారించే బాధ్యత కలిగిన న్యాయవ్యవస్థకు చాలా చెడ్డ సంకేతాలను పంపుతుంది. అందుకే కార్యనిర్వాహక మరియు న్యాయవ్యవస్థ మధ్య ఆయుధాల పొడవు వేరుగా ఉండాలి" అంటూ వ్యాఖ్యానించారు. శివసేన ఉద్ధవ్ వర్గం నేత సంజయ్ రౌత్ మరింత ముందుకెళ్లి సీజేఐపై విమర్శలు గుప్పించారు. మోడీని ఇంటికి పిలిపించుకున్న ఆయన మనకు న్యాయం చేయగలరా అంటూ ఎంపీ సంజయ్ రౌత్ ప్రశ్నించారు. గణేష్ పూజ కోసం మోడీ ఎన్ని ఇళ్లకు వెళ్లారో తెలియదు కానీ సీజేఐ ఇంటికి వెళ్లి మాత్రం హారతి ఇచ్చారన్నారు. రాజ్యాంగానికి కాపలాదారుగా ఉండాల్సిన వ్యక్తి రాజకీయ నేతల్ని ఇలా కలవడం ప్రజలకు తప్పుడు సంకేతాలు ఇస్తుందన్నారు. శివసేన కేసులో కేంద్రం మరో పార్టీగా ఉందని, ఇప్పుడు సీజేఐ మోడీని కలిశారు కాబట్టి ఆయన ఈ కేసు విచారణకు దూరంగా ఉంటే మంచిదంటూ సంజయ్ రౌత్ వ్యాఖ్యానించారు.

## భారీ హెచ్చరిక ఏపీకి మరో వాయుగుండం



**అమరావతి,:** వర్షాలు, వరదలతో విలవిల్లాడుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఇవి వదిలిపెట్టేలా కనపడటంలేదు. బంగాళాఖాతంలో సెప్టెంబరు మూడోవారంలో మరో అల్పపీడనం ఏర్పడుతుందని విశాఖపట్నం వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఇది వాయుగుండంగా బలపడి రాష్ట్రంవైపు కదిలే పరిస్థితులు ఎక్కువగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. రుతుపవన ద్రోణి ఉత్తర కోస్తా జిల్లాలకు దగ్గరగా కొనసాగుతుండటంతో అల్పపీడనాలు ఎక్కువగా ఏర్పడటానికి అవకాశాలున్నాయని, ఈ ప్రభావంతోనే ఈనెల చివరివారంలో వర్షాలు కురుస్తాయని పేర్కొన్నారు.

ఐదు డిగ్రీలు పెరిగిన ఉష్ణోగ్రతలు

వర్షాలు శాంతించడంతో ఉష్ణోగ్రతలు తమ ప్రతాపాన్ని చూపించడం ప్రారంభించాయి. రాష్ట్రంలో దాదాపు అన్ని ప్రాంతాల్లో సాధారణం కంటే రెండు డిగ్రీలు అదనంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. తిరుపతి, కడప, కావలి, నెల్లూరు, బాపట్ల, గన్నవరం, నరసాపురం, కాకినాడ, తుని, విశాఖపట్నంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు రెండు ఐదు డిగ్రీలు అదనంగా నమోదయ్యాయి. రుతుపవన విరామంవల్లే ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. రాష్ట్రం మొత్తంమీద బుధవారం ఉమ్మడి నెల్లూరు జిల్లా కావలిలో 38.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

ఒడిసావద్ద తీరం దాటిన వాయుగుండం

ఈరోజు చిత్తూరు, తిరుపతి, పార్వతీపురం మన్యం, అన్నమయ్య, శ్రీకాకుళం జిల్లాల్లో తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉంది. ప్రస్తుతం ఉత్తరాంధ్రకు ముప్పుగా పరిణమించిన వాయుగుండం ఒడిసావద్ద తీరం దాటింది. చత్తీస్ గడ్ మీదుగా మధ్యప్రదేశ్ లోకి ప్రవేశించి అల్పపీడనం బలహీనపడింది. దీని ప్రభావంతో రాజస్తాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురియనున్నట్లు భారత వాతావరణ కేంద్రం తెలిపింది. అలాగే ఏపీలో గోదావరిలో నీటిమట్టం పెరుగుతుండటంతో ఆకస్మికంగా వరదలు రావడానికి అవకాశం ఉందని హెచ్చరించింది. ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలతో గోదావరికి రోజురోజుకు నీటిమట్టం పెరుగుతోంది.

## కృష్ణమ్మ పరవళ్లు.. ఈ ఏడాది నాల్గోసారి శ్రీశైలం గేట్లు ఎత్తివేత..



**అమరావతి,:** ఈ ఏడాది కృష్ణా నదికి రికార్డు స్థాయిలో వరదలు వస్తున్నాయి.. శ్రీశైలం రిజర్వాయర్ గేట్లను ఈ ఏడాదిలో ఈ రోజు నాల్గోసారి ఎత్తారు నీటిపారుదలశాఖ అధికారులు.. ఇన్‌ఫ్లో తగ్గడంతో బుధవారం రోజే శ్రీశైలం గేట్లను మూసివేశారు అధికారులు.. అయితే, మరోసారి క్రమంగా వరద ఉధృతి పెరడంతో.. ఈ రోజు శ్రీశైలం డ్యామ్‌లోని ఒక గేటును ఎత్తారు.. ఒక్క గేటును 10 అడుగుల మేర ఎత్తి దిగువన నాగార్జున సాగర్‌కు నీటిని విడిచిపెడుతున్నారు.. శ్రీశైలం జలాశయానికి వరద నీరు కొనసాగుతోంది.. దీంతో.. ఈ సంవత్సరంలో నాలుగోవ సారి రేడియల్ క్రెస్టు గేట్ ఎత్తివేశారు అధికారులు.. జలాశయం ఒక గేట్ 10 అడుగులు మేర ఎత్తి నీటిని దిగువకు విడిచిపెడుతున్నారు.. ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 1,38,833 క్యూసెక్కులుగా ఉండగా.. ఔట్ ఫ్లో 96,081 క్యూసెక్కులుగా ఉంది.. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు అయితే.. ప్రస్తుతం నీటిమట్టం 884.50 అడుగులుగా ఉంది.. డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ 215.8070 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం నీటినిల్వ 212.9198 టీఎంసీలుగా ఉంది.. మరోవైపు.. కుడి గట్టు, ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగిస్తున్నారు.. మొత్తంగా.. ఇన్ ఫ్లో రూపంలో ప్రాజెక్టులోకి 1,38,833 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా.. ఒక గేటు ఎత్తడం.. జల విద్యుత్ ఉత్పత్తి ద్వారా 96,081 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టు నుంచి దిగువకు వెళ్తోంది..

# 'ఖైదీ' సైనికులు

### రష్యాతో యుద్ధానికి పంపుతున్న ఉక్రెయిన్.. సైనికుల కొరత నేపథ్యంలో వినూత్న నిర్ణయం వాళ్లంతా కొన్ని నెలల క్రితం దాకా ఖైదీలు. పలు నేరాలకు శిక్షను అనుభవిస్తున్న వారు.



కానీ ఇప్పుడు మాత్రం దేశ రక్షణ కోసం ప్రాణాలు పణంగా పెట్టి మరీ పోరాడుతున్న సైనిక వీరులు! రష్యాతో రెండేళ్లకు పైగా సాగుతున్న యుద్ధంలో నానాటికీ పెరుగుతున్న సైనికుల కొరతను అధిగమించేందుకు ఉక్రెయిన్ తీసుకున్న వినూత్న నిర్ణయం వారినిలా హీరోలను చేసింది. ఎంతోమంది ఖైదీలు పాత జీవితానికి ముగింపు పలికి సైనికులుగా కొత్త జీవితం ప్రారంభించారు. ఫ్రంట్ లైన్‌లో పోరాడుతూ, కందకాలు తవ్వడం వంటి సహాయక పనులు చేస్తూ యుద్ధభూమిలో దేశం కోసం చెమటోడుస్తున్నారు. రష్యాతో రెండున్నరేళ్ల యుద్ధం ఉక్రెయిన్‌ను సైనికంగా చాలా బలహీనపరిచింది. ఈ లోటును భర్తీ చేసుకుని రష్యా సైన్యాన్ని దీటుగా ఎదుర్కోవడానికి ఖైదీల వైపు మొగ్గు చూపింది. ఇందుకోసం ఉక్రెయిన్ కొత్త చట్టం చేసింది. దాని ప్రకారం వాళ్లను యుద్ధంలో సైనికులుగా ఉపయోగించుకుంటారు. అందుకు ప్రతిగా యుద్ధం ముగిశాక వారందరినీ విడుదల చేస్తారు. అంతేకాదు, వారిపై ఎలాంటి క్రిమినల్ రికార్డూ ఉండబోదు! దీనికి తోడు ఫ్రంట్‌లైన్లో గడిపే సమయాన్ని బట్టి నెలకు 500 నుంచి 4,000 డాలర్ల దాకా వేతనం కూడా అందుతుంది!! అయితే శారీరక, మానసిక పరీక్షలు చేసి, కనీసం మూడేళ్లు, అంతకు మించి శిక్ష మిగిలి ఉండి, 57 ఏళ్ల లోపున్న ఖైదీలను మాత్రమే ఎంచుకున్నారు. ఈ లెక్కన 27,000 మంది ఖైదీలు పథకానికి అర్హులని ఉక్రెయిన్ న్యాయ శాఖ తేల్చింది. కనీసం 20,000 మంది ఖైదీలన్నా సైనికులుగా మారతారని అంచనా వేయగా ఇప్పటికే 5,764 మంది ముందుకొచ్చారు. వారిలో 4,650 మంది ఖైదీలు సైనికులుగా అవతారమెత్తారు. ఈ 'ఖైదీ సైనికు'ల్లో 31 మంది మహిళలున్నారు! 21 రోజుల శిక్షణ తర్వాత వీరు విధుల్లో చేరారు.

గట్టి రూల్సే

ఖైదీలను ఇలా సైన్యంలోకి తీసుకునేందుకు కఠినమైన నిబంధనలే ఉన్నాయి. హత్య, అత్యాచారం, ఉగ్రవాదం, మాదకద్రవ్యాల నేరాలు, దేశద్రోహం, ఇతర తీవ్ర నేరాలకు పాల్పడిన వారికి పథకం వర్తించబోదు. నేరాలకు పాల్పడిన ఎంపీలు, ప్రభుత్వ ఉన్నతాధికారులు కూడా అనర్హులే. అయితే హత్యకు పాల్పడిన ఖైదీలను తమతో చేర్చుకునేందుకు అనుమతివ్వాలని ష్క్వాల్ బెటాలియన్ కోరుతోంది. ఫ్రంట్ లైన్‌లో అవసరమైన నైపుణ్యాలు వారికి బాగా ఉంటాయని వాదిస్తోంది. కొన్ని కేసుల్లో డ్రగ్స్ నేరాలకు పాల్పడ్డ వారినీ తీసుకుంటున్నారు.

జైలరే వారి కమాండర్!

తూర్పు ఉక్రెయిన్‌లోని పోక్రోవ్స్క్‌లో 59 బ్రిగేడ్‌లో 15 మందితో కూడిన పదాతి దళ సిబ్బంది విభాగానికి ఓ గమ్మత్తైన ప్రత్యేకత ఉంది. బ్రిగేడ్ కమాండర్ ఒలెగ్జాండర్ వాళ్లకు కొత్త కాదు. ఆయన గతంలో జైలు గార్డుగా చేశారు. 2022 ఫిబ్రవరిలో యుద్ధం మొదలవగానే సైనిక కమాండర్‌గా మారారు. ఇప్పుడు అదే జైల్లోని ఖైదీలు వచ్చి ఈ బ్రిగేడ్‌లో సైనికులుగా చేరారు. ఆయన కిందే పని చేస్తున్నారు! "యుద్ధభూమిలో వారు నన్ను మాజీ జైలు గార్డుగా కాక అన్నదమ్ములుగా, కమాండర్‌గా చూస్తారు. అంతా ఒకే కుటుంబంలా జీవిస్తాం. వీరికి తండ్రి, తల్లి, ఫిలాసఫర్... ఇలా ప్రతీదీ నేనే" అంటారాయన. సదరు జైలు నుంచి మరో పాతిక మంది దాకా ఈ బ్రిగేడ్‌లో చేరే అవకాశముందట.

మట్టి రుణం తీర్చుకునే చాన్స్

జైల్లో మగ్గడానికి బదులుగా సైనికునిగా దేశానికి సేవ చేసే అవకాశం దక్కడం గర్వంగా ఉందని 41 ఏళ్ల విటాలీ అంటున్నాడు. అతనిది డ్రగ్ బానిసగా మారి నేరాలకు పాల్పడ్డ నేపథ్యం. నాలుగు నేరాల్లో పదేళ్ల శిక్ష అనుభవించాడు. "మా ఏరియాలో అందరు కుర్రాళ్లలా నేనూ బందిపోట్ల సావాసం నడుమ పెరిగాను. ఇప్పటిదాకా గడిపిన జీవితంలో చెప్పుకోవడానికంటూ ఏమీ లేదు. అలాంటి నాకు సైన్యంలో చేరి దేశం రుణం తీర్చుకునే గొప్ప అవకాశం దక్కింది. ఇలాగైనా మాతృభూమికి ఉపయోగపడుతున్నాననే తృప్తి ఉంది. కానీ సైనిక జీవితం ఇంత కష్టంగా ఉంటుందని మాత్రం అనుకోలేదు. కాకపోతే బాగా సరదాగా కూడా ఉంది" అని చెప్పుకొచ్చాడు.

# గాలి నిండా మీథేన్!

### మనిషి నిర్వాకం వల్ల గత 20 ఏళ్లలో వాతావరణంలోకి ఏకంగా 67 కోట్ల టన్నులు

### విచ్చలవిడిగా బొగ్గు, చమురు వెలికితీతే ప్రధాన కారణం

### మీథేన్‌తో గ్లోబల్ వార్మింగ్‌తో పాటు శ్వాసకోశ సమస్యలు



పర్యావరణానికి ప్రధాన శత్రువు మనిషేనని మరోసారి రుజువైంది. శిలాజ ఇంధనాల వాడకం, పారిశ్రామికీకరణ వంటి మానవ కార్యకలాపాల వల్ల 20 ఏళ్లలోనే ఏకంగా 67 కోట్ల టన్నుల మేరకు ప్రమాదకర మీథేన్ వాయువు వాతావరణంలోకి విడుదలైందట. స్టాన్‌ఫర్డ్ వర్సిటీ సైంటిస్టుల తాజా అధ్యయనంలో తేలిన చేదు నిజమిది. ఈ దెబ్బకు పారిశ్రామికీకరణకు ముందు నాటితో పోలిస్తే గాలిలో మీథేన్ పరిమాణం ఏకంగా 2.6 రెట్లు పెరిగిపోయిందని ఆ నివేదిక పేర్కొంది. పైగా, "ఇవి 2020 నాటి గణాంకాల ఆధారంగా వేసిన లెక్కలు. ఈ నాలుగేళ్లలో పరిస్థితి మరింత దిగజారింది" అంటూ హెచ్చరించింది... 2000 నుంచి కొన్నాళ్ల పాటు వాతావరణంలో మీథేన్ పెరుగుదల కాస్త అదుపులోనే ఉంటూ వచ్చింది. కానీ ఆ తర్వాత పలు దేశాలు శిలాజ ఇంధనాల ఉత్పత్తి, వాడకాలను విచ్చలవిడిగా పెంచేయడంతో ప్రమాదకర స్థాయిలో పెరుగుతూ వస్తోంది. బొగ్గు, చమురు, సహజవాయువు తదితరాల వెలికితీత, వాడకం వల్ల వెలువడుతున్న మీథేన్ పరిమాణం గత 20 ఏళ్లలో ఏకంగా 33 శాతం పెరిగిపోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. అలాగే వ్యర్థాలు తదితరాల నుంచి మీథేన్ విడుదలవుతున్న 20 శాతం, వ్యవసాయం వల్ల మరో 14 శాతం పెరిగిందని అధ్యయనం తేల్చింది! 'ప్రపంచం పెద్దగా పట్టించుకోవడం లేదు గానీ, వాతావరణంలో పెరిగిపోతున్న మీథేన్ పరిమాణం పర్యావరణానికి పెద్ద విపత్తుగా పరిణమిస్తోంది' అని అధ్యయనానికి సారథ్యం వహించిన గ్లోబల్ కార్బన్ ప్రాజెక్ట్ హెడ్, స్టాన్‌ఫర్డ్ వర్సిటీలో పర్యావరణ శాస్త్రవేత్త రాబ్ జాక్సన్ హెచ్చరించారు. ఈ ప్రాజెక్టు గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను ఎప్పటికప్పుడు గమనిస్తుంటుంది. "2000 సంవత్సరంలో వాతావరణంలోని మొత్తం మీథేన్ పరిమాణంలో మనిషి వాటా 60 శాతంగా ఉండేది. ఇప్పుడది ఎకాయెకి 65 శాతానికి పెరిగింది. భూ వాతావరణంలో మీథేన్ పెరుగుదల కార్బన్ డయాక్సైడ్ (సీఓటూ) కంటే చాలా ఎక్కువగా నమోదవుతోంది. 2015లోనైతే వాతావరణంలో మీథేన్ సాంద్రత గత 80 లక్షల ఏళ్లలో ఎన్నడూ లేనంత భారీగా నమోదైంది! వాతావరణంలో వేలాది ఏళ్లపాటు ఉండిపోయే సీఓటూతో పోలిస్తే మీథేన్ ఉండేది 12 ఏళ్లే అయినా అది కలగజేసే నష్టం మాత్రం ఎక్కువ. ఎందుకంటే పర్యావరణానికి సీఓటూ కంటే మీథేన్ 82 రెట్లు ఎక్కువ నష్టం చేస్తుంది" అని జాక్సన్ వివరించారు. "మీథేన్, సీఓటూ ఉద్గారాలు ఇలాగే కొనసాగితే 2050 నాటికి ప్రపంచ సగటు ఉష్ణోగ్రతలు ఏకంగా 3 డిగ్రీలకు మించి పెరిగిపోతాయి. అది వినాశనానికి దారితీస్తుంది" అని ఆందోళన వెలిబుచ్చారు. ఈ అధ్యయన ఫలితాలు 'ఎన్విరాన్‌మెంటల్ రీసెర్చ్ లెటర్స్'లో మంగళవారం ప్రచురితమయ్యాయి.

#### కాగితాల్లోనే లక్ష్యం...

మీథేన్ ముప్పుపై అంతర్జాతీయ వేదికలపై ఎన్నోసార్లు చర్చోపచర్చలు జరిగాయి. పర్యావరణ శాస్త్రవేత్తల వరుస ఆందోళనల ఫలితంగా 2021లో దేశాలన్నీ దీనిపై లోతుగా చర్చించాయి. వాతావరణంలో మీథేన్ పరిమాణాన్ని తగ్గిస్తామంటూ ప్రతినబూనాయి. 'గ్లోబల్ మీథేన్ ప్లెడ్జ్'గా పిలిచే ఒప్పందంపై 100కు పైగా దేశాలు సంతకాలు చేశాయి. మీథేన్ ఉద్గారాలను 2030 నాటికి 30 శాతానికి పైగా తగ్గించాలన్నది దీని లక్ష్యం. ఫలితంగా 2050 నాటికి గ్లోబల్ వార్మింగ్‌లో 0.2 డిగ్రీ సెల్సియస్ మేరకు తగ్గుదల నమోదవుతుందని అంచనా. కానీ ఆచరణలో ఏ దేశమూ చేసింది పెద్దగా ఏమీ లేకపోవడంతో ఈ లక్ష్యం కాగితాలకే పరిమితమైంది. - సాక్షి, నేషనల్ డెస్క్

#### మీథేన్‌తో పెను ప్రమాదమే

ఏటా 5.8 కోట్ల టన్నుల మీథేన్ వాతావరణంలోకి విడుదలవుతోందని అంచనా. ఇందులో మనిషి వాటాయే ఏకంగా 60 శాతం. వ్యవసాయం, శిలాజ ఇంధనాల వెలికితీత, వాటి వాడకం తదితరాల వల్ల 60 శాతం మీథేన్ విడుదలవుతోంది. అమెరికాలో కేవలం గ్యాస్ డ్రిల్లింగ్ కారణంగా 2005 నుంచి ఇప్పటిదాకా ఏకంగా 1.17 కోట్ల టన్నుల మీథేన్ విడుదలై ఉంటుందని అంచనా! గాల్లో మీథేన్ పరిమాణం పెరిగితే వచ్చే సమస్యలు అన్నీ ఇన్నీ కావు. గ్లోబల్ వార్మింగ్‌కు ప్రధాన కారణమైన గ్రీన్‌హౌజ్ వాయు ఉద్గారాల్లో మీథేన్‌దే పెద్ద వాటా. పారిశ్రామికీకరణ అనంతరం గత 150 ఏళ్లలో ప్రపంచ సగటు ఉష్ణోగ్రతలు ప్రమాదకరంగా పెరిగిపోతుండటం తెలిసిందే. అందులో మూడో వంతు పెరుగుదల మీథేన్ వల్లే సంభవిస్తోంది! వాతావరణంలోని వేడిని మీథేన్ నిర్బంధించి దాన్ని తిరిగి భూమిపైకే పంపుతుంది. మరోలా చెప్పాలంటే భూ ఉపరితలంపై ఓజోన్ పొరలాంటి దాన్ని ఏర్పరుస్తుంది. అలా భూ ఉష్ణోగ్రతలు పైకి వెళ్లకుండా అడ్డుకుంటుంది. తద్వారా పర్యావరణం నానాటికీ వేడెక్కుతోంది. వాయు నాణ్యతను కూడా మీథేన్ బాగా దెబ్బ తీస్తుంది. దాంతో మనుషులతో పాటు జంతువుల్లో కూడా శ్వాసకోశ సంబంధిత సమస్యలు పెరుగుతాయి. పర్యావరణానికి కార్బన్ డయాక్సైడ్ కంటే మీథేన్ వల్ల జరిగే నష్టం ఏకంగా 82 రెట్లు ఎక్కువ! తాజా అధ్యయనం కేవలం 2020 నాటికి అందులో ఉన్న డేటా ఆధారంగా చేసినదే. ఈ నాలుగేళ్లలో మీథేన్ ప్రభావం మరింత వేగంగా పెరుగుతూ వస్తోందన్నది పర్యావరణవేత్తల మాట. తక్షణం దిద్దుబాటు చర్యలు తప్పవని వారంటున్నారు. భూ సగటు ఉష్ణోగ్రతల పెరుగుదలను అంతర్జాతీయంగా అంగీకరించిన 1.5 డిగ్రీ సెల్సియస్ స్థాయికి పరిమితం చేయాలంటే సీఓటూ ఉద్గారాలను సగానికి, మీథేన్ ఉద్గారాలను మూడో వంతుకు తగ్గించాలి. ఈ దిశగా తక్షణ కార్యాచరణ అత్యవసరం- బిల్ హేర్, క్లైమేట్ అనలిటిక్స్ సీఈఓ, పర్యావరణ శాస్త్రవేత్త

## పామాయిల్ ఆరోగ్యానికి అస్సలు మంచిది కాదా ఎందుకని



పామాయిల్ అనేది పామ్ పండ్ల నుంచి తీసే ఒక రకమైన కూరగాయ నూనె ఇది. దీన్ని ప్రాసెసింగ్ చేసే ఆహారపదార్థాల్లోనూ, సౌందర్య సాధనాలు, గృహోపకరణాల్లో ఎక్కువగా వినియోగిస్తారు. తక్కువ ధరలోనే లభించే నూనె కావడంతో చాలామంది దీన్ని ఎక్కువగా ఉపయోగించడం జరుగుతుంది. అయితే పామాయిల్ ఆరోగ్యానికి మంచిది కాదని ఆరోగ్య నిపుణులు పదే పదే చెబుతుంటారు. అదీగాక ది ఆరోగ్యానికే కాకుండా ఈ చెట్ల పెంపకం అటవీ నిర్మూలన, జీవవైవిధ్యం, వాతావరణ మార్పులు వంటి పర్యావరణ నష్టాలతో ముడిపడి ఉందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. అసలు నిజంగానే ఈ పామాయిల్ ఆరోగ్యానికి మంచిది కాదా? ఎందువల్ల? తదితరాల గురించి సవివరంగా చూద్దాం.

ఎలా ఆరోగ్యానికి హానికరం అంటే..

ఇందులో సంతృప్త కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవి సుమారు 50% వరకు ఉంటాయి. అందువల్ల దీన్ని అధికంగా ఉపయోగిస్తే శరీరంలో ఎల్‌డీఎల్ అనే చెడు కొలస్ట్రాల్ స్థాయిలు పెరిగిపోయే అవకాశం ఎక్కువగా ఉంటుంది. దీని కారణంగా గుండె జబ్బులు, స్ట్రోక్ వంటి హృదయ సంబంధ వ్యాధుల బారిన పడే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ప్రాసెస్ చేసిన పామాయిల్‌లో సంభావ్య ట్రాన్స్‌ఫ్యాట్స్‌లు ఏర్పడతాయి. ఇవి గుండెజబ్బులు, మంట, ఇన్సులిన్ నిరోధకతతో సహా అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. అంతేగాదు అధిక ఉష్ణోగ్రతల వద్ద ప్రాసెస్ చేయడం వల్ల ఆ ఆయిల్‌లో ఆరోగ్యానికి హానికరమైన కలుషితాలు ఉత్పత్తి అవుతాయి. ఈ సమ్మేళనాలు కేన్సర్ కలిగించేవని పరిశోధనల్లో తేలిందని నిపుణులు చెబుతున్నారు. అంతేగాదు జంతు అధ్యయనంలో మూత్రపిండాలు, కాలేయం సంబంధ సమస్యలను కలిగిస్తుందని తేలిందని వెల్లడించారు. కొన్ని అధ్యయనాల్లో డీప్ ఫ్రైడ్ ఫుడ్స్‌లో ఈ పామాయిల్ శరీరంలో మంటను పెంచుతుందని తేలింది కూడా. దీర్ఘకాలిక మంట అనేది గుండె జబ్బులు, మధుమేహం, కేన్సర్‌లతో సహా వివిధ ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. పామాయిల్‌ను కలిగి ఉండే ఆహారాలు తరుచుగా ప్రాసెస్ చేసినవి, కేలరీలు దట్టమైనవి. అందువల్ల తరుచుగా ఇవి తినడం వల్ల బరువు పెరిగి ఊబకాయానికి దారితీస్తుంది. పైగా టైప్ 2 మధుమేహం, గుండెజబ్బులు, కేన్సర్ వంటి దీర్ఘకాలికి వ్యాధుల బారిన పడే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అలాగే పామాయిల్ ఉత్పత్తి ప్రక్రియలో పురుగుమందుల అవశేషాలు, ఇతర పర్యావరణ కలుషితాలు కలిగి ఉండవచ్చు. ఇది ఆరోగ్య ప్రమాదాలను పెంచుతుంది. ముడి పామాయిల్‌లో విటమిన్ ఈ, బీటా కెరోటిన్ వంటి ప్రయోజనకరమైన పోషకాలు ఉంటాయి. అయినప్పటికీ ఆహార ఉత్పత్తులలో ఉపయోగించే చాలా పామాయిల్ శుద్ధి చేయబడిందే. దీనిలో ప్రయోజనకరమైన పోషకాలు ఉండనే ఉండవని చెబుతున్నారు. పామాయిల్ మితంగా వినియోగిస్తే సమతుల్య ఆహారంలో భాగం కావచ్చు. మంచి ప్రయోజనాలను పొందగలుగుతారని చెబుతున్నారు నిపుణులు. అయితే ఏదీఏమైనా పామాయిల్ కంటే ఆలివ్, కొబ్బరి లేదా అవకాడో వంటి ఆరోగ్యకరమైన వంట నూనెలకే ప్రాధాన్యత ఇవ్వమని సూచిస్తున్నారు నిపుణులు.

